## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاِنۡ یَّمۡسَسۡكَ اللّٰهُ بِضُرٍّ فَلَا كَاشِفَ لَهٗۤ اِلَّا هُوَ ؕ وَاِنۡ یَّمۡسَسۡكَ بِخَیۡرٍ فَهُوَ عَلٰی كُلِّ شَیۡءٍ قَدِیۡرٌ ○ (سورۃ الانعام:18)

**అనువాదం:** కనుక అల్లాహ్ నీకు ఏదేని హాని కల్గించినచో దానిని అతడు తప్ప మరెవడు దూరము చేయడలేడు. అతడు నీకు ఏదేని మేలు కల్గించినచో అతడు ప్రతి దానిని శాసించు శక్తిమంతుడు.

**(అన్ఆమ్: 18).**


بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُهٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِهِ الۡكَرِیۡمِ    وَعَلٰی عَبۡدِهِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَكُمُ اللّٰهُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: 7

సంచిక : 5

వార్షిక చందా 575/-రూ॥

**03 ఫిబ్రవరి, 2022 క్రీ, శ. 01 రజబ్ 1443 హి, ఖ. 03 తబ్లీఘ్, 1401 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِكۡ لَنَا فِیۡ عُمُرِهٖ وَاَمۡرِهٖ

## అహ్మదియ్య కేంద్రమైన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో 126వ వార్షిక బహిరంగ సభల విజయవంతమైన, శుభప్రదమైన నిర్వాహణ.

కోవిడ్ మహమ్మారి మనస్సులో దాగిన రాగద్వేశాలను దూరం చేయలేదు, అల్లాహ్ తాలా యొక్క ఈ హెచ్చరికల నుండి మానవుడు ఎలాంటి గుణపాఠంను నేర్చుకోలేదు. ఒకవేళ ఈ విధముగానే వ్యవహరిస్తున్నచో చాలా భయంకరమైన దుష్ఫలితాలు వెలువడుతాయి.

---

నేడు నేను ఇస్లాం యొక్క శాంతియుత కొన్ని బోధనలు మీముందుప్రస్తావించెదను. ఒకవేళ అందుకు అనుగుణముగా నడుచుకున్నచో ఈ ప్రపంచమే శాంతి సామరస్యతలకు నిలయంగా మారుతుంది.

---

ఒక ధర్మము వారు మరొకరి ధర్మ స్థాపకులను అసత్యులని ప్రకటిస్తూ వారిపై ఆరోపణలు చేయకూడ దని ఇస్లాం నేర్పుతున్నది. ●ఇతర మతాలన్ని అసత్యమైవని ఇస్లాం ప్రకటించడం లేదు. ●అన్ని మతాలలో ఒక అవతారపురుషుడు అవతరించాడని ఇస్లాం తెల్పుతుంది. ●పవిత్ర ఖుర్ఆన్‌లో ఉన్నటు వంటి వ ఇన్ మిన్ ఉమ్మతిన్ ఇల్లా ఖలాఫిహా నజీరున్ కు అనుగుణముగా ప్రతి ముసల్మానుడు హజ్రత్ ఏసు క్రీస్తును, హజ్రత్ మూసా (అ) అదే విధముగా హైందవులు అవతారులనుకూడ గౌరవిస్తుంటాడు. ● ధర్మాన్మి విశ్వసించువారిని, ఆ ధర్మ అవతారులను గౌరవించండి అని ఇస్లాం బోధిస్తుంది.

●ఇస్లాం ఒక ఉగ్రవాద మతం అని, ప్రారంభ కాలంలో ప్రజలను బలవంతముగా ముసల్మానులుగా మార్చారు అనే ఒక తప్పుడు భావనలు ఇస్లాం ధర్మ విషయంలో గలవు. కాని ఇస్లాం ఆయా భావనలను ఖండిస్తుంది. ●ప్రపంచీకులు స్వీకరించనందున ఇస్లాం ఎవరిని శిక్షించలేదు, ఒకనేడు ముసల్మానులు ఈ బోధనలకు అనుగుణముగా నడుచుకున్నచో ప్రపంచీకుల ఆసక్తి ఇస్లాం వెపు మళ్ళుతుంది. ●సంస్కరణయే ద్వేయముగా ఉండాలి, శిక్షించడం వలన సంస్కరించబడుతాడా? లేకా క్షమించడం వలన సంస్కరించబడుతాడా? చూసుకోవాలి, కేవలం సంస్కరణయే ముఖ్యోద్దేశమై ఉండాలి. ●అన్ని రకాల వ్యవహారాలలో ఎదుటివారి హక్కులను దృష్టియందుంచు కోవాలని ఇస్లాం నేర్పుతుంది. ●గర్వించకూడదు, ఇతరులను చులకనగా చూడకుము, అవమానించకుము, గర్వితులకు ఎన్నడు ఉన్నతమైన స్థాయి లభించదు. వినమ్రతే నిజమైన నాయకత్వాన్ని అనుగ్రహిస్తుంది, ఈ నాయకత్వమే చాలా కాలం వరకు శాంతి, సామరస్యతలు స్థిరపడుటకు దోహదపడుతుంది.

---

జాల్సా శుభములను కూడ సభికులు తమ వెంటతీసుకవెళ్ళుదురుగాకా!, ఈ జల్సా కార్యక్రమాలను ఆలకించు ఉత్సాహాత, ఆసక్తి ప్రపంచీకులందరిలో కల్గుగాకా!, ఈ ఇస్లామీయ పవిత్రమైన బోధనల ఆధారముగా ఒక గుణాత్మకమైన మార్పును సృష్టించువారగుదురుగాకా!.

---

ముస్లిం టెలివిజన్ అహ్మదియ్య ఇంటర్నేష్నల్ ద్వారా సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సభీకులనుద్దేశించి చేసిన విశ్వాసభరిత జల్సా ముగింపు ప్రసంగం.

¤కరోణ కారణంగా హుజూర్ అన్వర్ గారి మార్గదర్శకాల మేరకు మరియు ప్రభుత్వ ఆదేశాల మేరకు తక్కువ స్థాయిలోనే జల్సాను నిర్వహించడం జరిగింది. ¤కాని లైవ్ స్ట్రీమీంగ్ ద్వారా అహ్మదీయులందరు ప్రయోజనాన్ని పోందారు. లైవ్ స్ట్రీమింగ్ ద్వారా 1లక్ష6వేల 46మంది జల్సా కార్యాక్రమాలను వీక్షించారు, ఆలకించారు. ¤8 దేశాల నుండి ప్రాతినిధ్యం వహించారు. ¤దర్సుల్ ఖుర్ఆన్ మరియు దైవనామ స్మరణలతో నిండిన పరిసరాలు. ఉలమాల విశ్వాస భరితమైన ఉపన్యాసాలు. ¤దేశ 6 భాషలలో జల్సా కార్యక్రమాల అనువాదం. ¤జమాఅత్ సభ్యులకు అవగాహన కల్పించడం కోసం శిక్షణ భాగంలో తయారు చేయబడిన ఒక డాక్యూమెంటరీని కూడ చూపించడం జరిగింది. ¤వివాహ ప్రకటనలు. ¤ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా జల్సా ప్రసారాలు. ¤శాంతియుత వాతవరణంలో జల్సా కార్యామ్రాలన్నియు విజయవంతముగా పూర్తి గావించబడ్డాయి.

**( నివేధిక: మన్సూర్ అహ్మద్ మస్రూర్ (నివేదిక ఇంచార్జ్)**

(గత సంచిక తరువాత) బెహస్తి మఖ్బరా, దారుల్ మసీహ్, మస్జిద్ ముబారక్, మస్జిద్ అక్సా మరియు మినారతుల్ మసీహ్‌లకు చిన్న చిన్న రంగు రంగుల లైట్స్‌లను అలంకరించి పెళ్ళి కూతురు వలే ముస్తాబు చేశారు. ఆ విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మవూద్ అలైహిస్సలాం గారి ఈ ఆధ్యాత్మిక నగరం తన అంతర్గత తేజస్సుతో పాటు బాహ్యావెలుగులతో ప్రకాశించసాగింది.

**సేవకులు మరియు జల్సా నిర్వాహణ కార్యాక్రమాల పరిశీలన:**

దివి 21 డిసంబర్ 2021 మంగళవారం రోజున 10:45 నిమిషాలకు బుస్తానే అహ్మదియ్య అయినా జల్సా ప్రాంగణంలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రతినిధిగా గౌ॥ మౌలాన ముహమ్మద్ ఇనాం ఘోరి సాహెబ్ గారి అధ్యక్షతలో సేవకులకు హితబోధ చేయు కార్యక్రమం ప్రారంభమైనది. హుజూర్ అన్వర్ ప్రతినిధి బుస్తానే అహ్మద్‌లోకి ప్రవేశించగా సేవకులందరు అహ్‌లన్ వ సహ్‌లన్ వ్వమర్‌హబా అనే నినాదాలతో సాధారముగా ఆహ్వానించారు. వారు ముందుగా తమ తమ శాఖల పతాకంల ముందు నిలబడిఉన్నా జల్సా సాలానలో విధులు నిర్వహించే శాఖల నిర్వాహకులు, ఇంచార్జులు, అధికారులను వారి సేవకులను మర్యాద పూర్వకముగా కలుసుకున్నారు. ఆ తరువాత పవిత్ర ఖుర్ఆన్ పారాయణం ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా చిరంజీవి లుఖ్మాన్ అహ్మద్ తఖీ ఖుర్ఆన్ సూక్తులను మరియు అనువాదంను చదివి వినిపించారు.ఆ తరువాత హుజూర్ అన్వర్ ప్రతినిధి ప్రసంగించారు. వారు తమ ప్రసంగంలో ఈ విధముగా తెలిపారు. అల్ హందులిల్లాహ్ 2 సంవత్సరాల విరామం తరువాత అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జల్సా సాలాన ఖాదియాన్‌నునిర్వహించుకొను భాగ్యము మనకు లభిస్తున్నది. ఈ జల్సాలో సాధారణముగా సభ్యులు తక్కువగా పాల్గొన్నప్పటికి ప్రత్యక్ష ప్రసారాల ద్వారా భారతదేశ అహ్మదీయులందరికి జల్సా కార్యక్రమాలను చూపించే, వినిపించే ఏర్పాట్లు చేయడం జరిగింది.

(పొరపాటున రిపోట్ డిలిట్ కావడం వలన సమయం లేనందున తదుపరి సంచికలో ప్రచురించెదము)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రయిటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

బిలాల్ రజిను వారి యజమాని మండుచున్న ఇసుకపై పడుకోబెట్టి వారి శరీరంపై బండరాళ్ళను మోపేవారు. అంతేగాకా వారి రజి యదపై ఎగిరి దూకమని కొంత మంది యువకులను నియమించేవారు. .... హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఈ దౌర్జన్యాన్ని చూసి వారి యజమానికి వారి ఖరీదును చెల్లించి వారికి స్వతంత్రాన్ని కల్పించారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ను బాధించాలని ఖురైష్‌లందరు ఏకాభిప్రాయానికి వచ్చి ఒక తీర్మాణాన్ని వ్రాసుకున్నారు. అట్టి విపత్కర సమయంలో కూడ హజ్రత్ సిద్దీఖే అక్బర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా నిలిచారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అత్యంత ఆధరణీయతను పొందిన ఖులఫాయే రాషిదీన్ సిద్దీఖే అక్బర్ రజియల్లాహు తాలా అన్‌హు గారి మహత్యములు, ప్రత్యేకతలు.

అఫ్ఘనిస్తాన్ మరియు పాకిస్తాన్‌లకు చెందిన అహ్మదియ్యుల కొరకు ప్రత్యేక దుఆల ప్రకటన.

అల్లాహ్ తాలా ప్రపంచీకులకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గుర్తించు భాగ్యమును కల్గించాలని, అన్ని రకాల దుష్టత్వములను రూపుమాపాలని , ప్రపంచీకులు తమ సృష్టికర్త వాస్తవికతను గుర్తించు వారలను చేయుమని దుఆలు చేయగలరు.

అల్ హాజ్ అబ్దుర్రహ్మాన్ ఏనైన్ ఘనా జల్సా సాలాన అధికారి, అజియాబ్ అలీ ముహమ్మద్ జబాలి సాబ్ ఉర్దన్, దీన్ ముహమ్మద్ షాహిద్ మాజి మురబ్బి సిల్‌సిలా. మియాం రఫీఖ్ అహ్మద్ జల్సా సాలాన రబ్వా కార్యాలయ సేవకులు, ఖానిత జఫర్ సాహెబా (భర్త) ఏహ్‌సానుల్లాహ్ జఫర్ సాహెబ్ అమెరికా మాజి అమీర్ గార్ల విశిష్టతలు, ప్రత్యేకతలను గూర్చిన ప్రస్తావన మరియు పరోక్ష జనాజ నమాజ్‌లు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 17 డిసంబర్ 2021, (17 ఫతహ్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తాలాఅన్‌హు ప్రస్తావనలో వారు రజి బానిసలను విడిపించు ఆంశంను గూర్చి తెల్పడం జరుగుతుంది. ఆ క్రమంలోనే మరికొన్ని సంఘటనలు గలవు. హజ్రత్ అబూబకర్ రజి నహ్‌దియ్యా మరియు వారి కుమార్తేను ఇరువురిని విడిపించారు. వీరుఇరువురు బనూ అబ్దుద్దార్‌కు చెందిన ఇక మహిళ యొక్క బానిసరాల్లు. హజ్రత్ అబూబకర్ రజి వారి ఇరువురి వద్ద నుండి వెళ్ళుచుండగా వారి యజమానురాలు వారిని పిండి పట్టించుకొని రావడం కోసం పంపించింది. ఆ సమయంలో ఆ యజమానురాలు ఇలా అన్నది. అల్లాహ్ ప్రమాణం! నేను ఎన్నడు కూడ మీ ఇరువురికి స్వతంత్రాన్ని కల్పించను. బహుశ మరొకరిపై ప్రమాణం చేసి ఉండవచ్చును. మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. ఓ ఉమ్మే ఫలాన! నీ ప్రమాణాన్ని తెంచుము. అందుకు ఆ మహిళ వెళు ్ళ, వెళ్ళు నీవే వారిని చెడగొట్టావు. ఒకవేళ నీకు వారిపై అంత అభిమానం ఉన్నట్లైతే వారిని నీవే విడిపించుము అని అన్నది. అందుకు హజ్రత్ అబూబకర్ రజి వారి ఇరువురికి బదులుగా నీకు ఎంత మొత్తం కావాలి? అని అడిగారు. ఆ మహిళ ఇంత మరియు ఇంత అని సమాధానం ఇచ్చింది. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి అలాగైనచో నేను వారి ఇరువురిని కొనుగోలు చేశాను, వారి ఇరువురికి స్వతంత్రమును కల్పించాను అని సమాధానం ఇచ్చారు. ఆపై హజ్రత్ అబూబకర్ రజి ఆ వారితో ఆ మహిళ పిండిని ఆ మహిళకే తిరిగి ఇచ్చివేయండి అని అన్నారు. అనగా వారి ఇరువురితో ఎవరినైతే బానిసలుగా చేసుకున్నారో. వారితో మీరు పిండి పట్టించుకోవడానికి తీసుక వెళ్ళుచున్న వాటిని ఆ మహిళకు ఇచ్చివేయండి అని అన్నారు. అందుకు ఆ ఇరువురు ఓ అబూబకర్ రజి! మేము ఈ పనిని పూర్తి చేసి వారికి పిండి అప్పగించి రాకూడదా?. అనగా మాకు అప్పగించిన పనిని పూర్తి చేసి వారి పిండి వారికి ఇచ్చిరాకూడదా? అని అడిగారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి సరే మంచిది, ఒకవేళ మీరు ఇలాగే కోరుకున్నచో అలాగే పూర్తి చేయుము అని అన్నారు.

హజ్రత్ అబూబకర్ రజి ఒకసారి బనూ ముఅమ్మల్ యొక్క ఒక బానిసరాలు వద్ద నుండి వెళ్ళుచున్నారు. బనూ ముఅమ్మల్ కూడ బనూ అద్దీ బిన్ కఅబ్ కు చెందిన ఒక తెగయే. ఆ బానిసరాలు ఇస్లాంను స్వీకరించినది. ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఆమేను ఇస్లాం నుండి మరలించుటకు ఆమేను కౄరముగా బాధించుచుండెను. హజ్రత్ ఉమర్ రజి అప్పటి వరకు అన్యారాధులుగానే ఉన్నారు. ఇస్లాంను స్వీకరించలేదు. వారు ఆ మహిళను కౄరముగా హింసించేవారు. అలసిపోయినప్పుడు నేను అలసిపోవడం వలన నీకు కొంత విరామం ఇస్తున్నాను అని ఆ మహిళతో అనేవారు. అందుకు ఆ మహిళ అల్లాహ్ కూడ నీతో ఈ విధముగానే వ్యవహరించును అని అనేది. మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజి ఆ బానిసరాలిని కూడ కొనుగోలు చేసి స్వతంత్రాన్ని కల్పించారు.

మరొక కథనములో ఈ విధముగా గలదు, హజ్రత్ అబూబకర్ రజి తండ్రి అబూ ఖుహాఫ వారితో ఇలా అన్నారు. ఓ నా కుమారుడా!. నీవు బలహీనులకు స్వతంత్రాన్ని కల్పిస్తున్నట్లుగా నాకు తెలిసింది. ఒకవేళ నీవు అలానే చేయదలచు కున్నచో నీవు వారికి బదులుగా బలవంతులకు స్వతంత్రాన్ని కల్పించు, ఫలితముగా వారు నీకు తోడుగా నిలుస్తారు, నిన్ను కాపాడుతారు అని అన్నారు. కథకుడు మ రల ఇలా తెలిపాడు: హజ్రత్ అబూబకర్ రజి ఓ నా ప్రియమైన తండ్రి! నేను కేవలం వైభవోపేతుడైన అల్లాహ్ ప్రీతిని కోరుకుంటున్నాను అని సమాధానం ఇచ్చారు.

(సీరతుల్ హల్బియా లి ఇబ్నే హష్షామ్ పుట 236, జికర్ అదువున్ అనిల్ ముష్రికీన్ అలల్ ముస్తజ్అఫీన్.... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

ఈ క్రమంలోనే కొందరు విశ్లేషకులు అల్లామా ఖర్తబి మరియు అల్లామా ఆలూసి వంటి వారు హజ్రత్ అబూబకర్ రజి చేసిన ఆ పని వలన వారి గొప్పతనాన్ని తెలియజేయుటకు ఈ క్రింది సూక్తులను అవతరించినట్లు పేర్కొన్నారు.

فَاَمَّا مَنْ اَعْطٰى وَاتَّقٰى ○ وَصَدَّقَ بِالْحُسْنٰى ○ فَسَنُيَسِّرُهٗ لِلْيُسْرٰى ○ وَاَمَّا مَنْۢ بَخِلَ وَاسْتَغْنٰى ○ وَكَذَّبَ بِالْحُسْنٰى ○ فَسَنُيَسِّرُهٗ لِلْعُسْرٰى ○ وَمَا يُغْنِيْ عَنْهُ مَالُهٗۤ اِذَا تَرَدّٰى ○ اِنَّ عَلَيْنَا لَلْهُدٰى ○ وَاِنَّ لَنَا لَلْاٰخِرَةَ وَالْاُوْلٰى ○ فَاَنْذَرْتُكُمْ نَارًا تَلَظّٰى ○ لَا يَصْلٰىهَاۤ اِلَّا الْاَشْقَى ○ الَّذِيْ كَذَّبَ وَتَوَلّٰى ○ وَسَيُجَنَّبُهَا الْاَتْقَى ○ الَّذِيْ يُؤْتِيْ مَالَهٗ يَتَزَكّٰى ○ وَمَا لِاَحَدٍ عِنْدَهٗ مِنْ نِّعْمَةٍ تُجْزٰۤى ○ اِلَّا ابْتِغَآءَ وَجْهِ رَبِّهِ الْاَعْلٰى ○ وَلَسَوْفَ يَرْضٰى ○

కావున (సత్పథములో) ఇచ్చినవాడు, అల్లాహ్‌కు భయపడినచో ○ ఉ త్తమోత్తమైన సత్కార్యమును ధృవీకరించినవాడు ○ మేమతనికి తప్పక సౌలభ్యములు ప్రసాదింతుము ○ లోభితనమునవలంభించి అశ్రద్ధ వహించిన వానికి ○ ఉ త్తమోత్తమైన సత్కార్యమును నిరాకరించువానికి ○ మేమతనిని తప్పక ఇబ్బందులకు గురి చేయుదుము ○ నాశనమై అతని ధనము అతనికెట్టి ఉపయోగపడదు ○

నిశ్చయముగా మార్గదర్శనము చూపుట మొత్తముపై మా కర్తవ్యము ○ నిశ్చయముగా అంతము కూడ, ప్రాంభము కూడ తప్పక మా ఆధీనమునందున్నది ○ కనుక జ్వాలలు గ్రమ్ము అగ్ని నుండి మిమ్ములను నేను భయపెట్టెదను ○ అందులో గొప్ప అభాగ్యుడు తప్ప మరెవడే ప్రవేశించడు ○ నిరాకరించి, వీపు త్రిప్పుకొనినవాడు. ○అందరి కంటే ఎక్కువనున్న నిష్టాపరుడు దాని నుండి తప్పక రక్షించబడును. ○పవిత్రతను గోరుచు తన ధనము నిచ్చువాడు దాని ప్రతిఫలము ఇవ్వడానికి అతనిపై ఎవని ఋణములేదు. ○ (ఇతడు) కేవలం తమ అత్యున్నతమైన ప్రభువు ప్రీతిని గోరుచు (ఖర్చుచేయును) అతడు తప్పక రాజీపడును. (అల్‌లైల్: 6-22)

(సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు కార్యనిర్వాహణ. ఉర్దూ అనువాదం పుట 74)( అల్ జామిఅ లిఎహ్‌కాముల్ ఖుర్‌ఆన్ లి ఇమాముల్ ఖుర్తబి, సంపుటి 2, పుట 3330, సూరత్‌లైల్ దార్ ఇబ్నే హజమ్ బెహ్‌రూత్ 2004)

హజ్రత్ అబూబకర్ రజి స్వతంత్ర కల్పించిన బానిసలలో హజ్రత్ ఖబబ్ బిన్ అరస్ రజి కూడ ఉన్నారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు హజ్రత్ ఖబ్బాబ్ బిన్ అరత్ రజిను గూర్చి ప్రస్తావించుతూ ఇలా పేర్కొన్నారు. “ ఒక అనుచరుడు రజి, గతంలో బానిసగా ఉండేవారు. ఒకసారి వారు స్నానం చేయడానికి దుస్తువులను విప్పారు. ఒక వ్యక్తి ప్రక్కనే ఉన్నాడు. అతడు వారి వీపు భాగాన్ని చూడగా, వీపు భాగపు చర్మము పై నుండి చాలా గట్టిగా, గరుకులు గరుకులుగా గేదల చర్మం వలే ఉన్నది. అతడు ఆ చర్మాన్ని చూసి ఆశ్చర్యపోయి మీకు ఆ జబ్బు ఎప్పటి నుండి ఉన్నది? మీ వీపు భాగపు చర్మము ఎందుకు అంత మందముగా జంతువుల చర్మము వలే ఉన్నది? అని అడిగాడు. ఆ ప్రశ్న విని వారు రజి నవ్వుకున్నారు. ” హజ్రత్ ఖబ్బాబ్ రజి నవ్వుకున్నారు “ఆపై ఇలా అన్నారు. ఇది జబ్బు కాదు, మేము ఇస్లాంను స్వీకరించిన ప్రారంభ కాలంలో మా యజమానులు మమ్ములను హింసించాలని నిర్ణయించుకున్నారు. ఆ క్రమంలోనే వారు మండుతున్న ఎండలో మమ్ము పడుకోబెట్టి చిత్రహింసలకు గురిచేసేవారు. ఆపై ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించమని అంగీకరించుమని మాతో పలికించుటకు ప్రయత్నించేవారు. అందుకు మేము సమాధానంగా కల్మా షహాదత్ చదువేవారము. అందుకు వారు ఇంకా ఎక్కువగా హింసించేవారు. అయినా కూడ వారి కోపం తగ్గనిచో రాళ్ళపై లాక్కేళ్ళేవారు.” మరల ఇలా వ్రాసారు: అరబ్ ప్రజలు తమ ఇళ్ళ పునాదులు నీటిని పీల్చుకోకుండ ఉండడం కోసం గోడలకు చుట్టు ప్రక్కల రాళ్ళను వేసుకునేవారు ఆ రాళ్ళను పంజాబీలో కింగర్ అంటారు. ఇవి చాలా గరుకులు గరుకులుగా మొన తేలి ఉంటాయి. ప్రజలు వీటిని తమ ఇళ్ళ ముందు ఎందుకు వేసుకునేవారనగా వరదలు వచ్చినప్పుడు వరద నీటి నుండి తమ ఇళ్ళకు నష్టం వాటిల్లకూడదని వేసుకునేవారు. ” అనగా గోడలకు నష్ట వాటిల్లకూడదని. “ ఆ అనుచరుడు ఇలా తెలిపాడు. మేము ఇస్లాంను తిరస్కరించనందున వారు మమ్ములను హింసించి, హింసించి అలసిపోయినప్పుడు మా కాళ్ళకు త్రాళ్ళు కట్టి ఆ రాళ్ళపై లాక్కేళ్ళేవారు. కావున నీవు చూస్తున్న ఈ చర్మము వారు హింసించడం వలన, మరియు రాళ్ళపై లాక్కేళ్ళడం వలన జరిగిన మార్పుల ఫలితము. మొత్తానికి కొన్ని సంవత్సరాల వరకు హింసలు భరించాము. చివరికి హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు ఈ హింసను చూసి భరించలేక పోయారు. కావున వారు తమ ఆస్తులలో అధిక భాగమును విక్రయించి వారిని విడిపించారు. ”(ఖుత్బాతే మహ్‌మూద్ సంపుటి 22, పుట 546-547, జుమా ప్రసంగం 31 అక్టోబర్ 1941)

మరల హజ్రత్ అబూబకర్ రజి బానిసలకు స్వతంత్రాన్ని కల్పించిన విషయాన్ని ప్రస్తావించుతూ మరొక చోట హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఇలా తెలిపారు: “ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించిన బానిసలు వివిధ జాతులకు చెందినవారు. వారిలో నిగ్రోజాతికి చెందిన వారు కూడ గలరు. ఉదా॥ బిలాల్ రజి, అమ్మార్ రజి. బిలాల్ రజిను వారి యజమాని మండుచున్న ఇసుకపై పడుకోబెట్టి వారి శరీరంపై బండరాళ్ళను మోపేవారు. అంతేగాకా వారి రజి యదపై ఎగిరి దూకమని కొంత మంది యువకులను నియమించేవారు. .... హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఈ దౌర్జన్యాన్ని చూసి వారి యజమానికి వారి ఖరీదును చెల్లించి వారికి స్వతంత్రాన్ని కల్పించారు.” (దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 193-194)

ఒకసారి హజ్రత్ అబూబకర్ రజి ఏబిసీనియా(హబ్షా) వైపు ప్రస్థానం చేయాలని నిశ్చయించుకున్నారు. ఈ విషయమును గూర్చి ఈ విధముగా గలదు: ముసల్మానులు రోజు రోజుకు అభివృద్ధి చెందడం, ఇస్లాంను గూర్చి అందరికి తెలియడంతో అవిశ్వాస ఖురైషులు విశ్వసించిన ముసల్మానులను చాలా చిత్రహింసలకు గురి చేయసాగారు. వారిని వారి ధర్మం నుండి మరల్చాలనే ఉద్దేశాన్ని వారు ఎంచుకున్నారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు ఇతర దేశాలకు వలస వెళ్ళిపోండి అని ఆదేశిస్తూ, నిశ్చయముగా అల్లాహ్ మీ అందరిని మరల ఏకం చేయును అని తెలిపారు. అందుకు అనుచరులు మేము ఏ దేశానికి వెళ్ళిపోవాలి? అని విన్నవించుకున్నారు. హుజూర్ (స) తమ చేతిని హబ్షా ఎబిసీనియా వైపు చూపించారు. ఈ ఘటన నబ్బీవ్వ సంవత్సరానికి చెందినది. ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాల మేరకు 11 మంది పురుషులు, 4 గురు మహిళలు హబ్షా వైపు వలస వెళ్ళారు. (షరహ్ జర్ఖాని అలల్ మవాహిబ్ లిల్ దని, సంపుటి 1, పుట 503-504, అల్ హిజ్రతుల్ ఊలా ఇలల్ హబ్షా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996).

ముసల్మానులు హబ్షా వైపు వలస వెళ్ళిన తరువాత నుండి హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలాఅన్‌హును కూడ చిత్రహింసలకు గురిచేయసాగారు. అందుకని వారు రజి కూడ హబ్షా వైపువలస వెళ్ళాలని నిశ్చయించుకున్నారు. ఈ అంశంను గూర్చి బుఖారిలో ఒక కథనము ఈ విధముగా గలదు: హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా ఇలా విధముగా ఉల్లేఖించారు. ముసల్మానులను క్రూరముగా చిత్రహింసలకు గురి చేసినప్పుడు హజ్రత్ అబూబకర్ రజి వలస వెళ్ళాలని సంకల్పించుకొని హబ్షా వైపు ప్రయాణించారు. ఈ క్రమంలో వారు రజి బరకుల్ ఘిమాద్ ప్రాంతానికి చేరుకోగా, ఈ బరకుల్ ఘిమాద్ యమన్ కు చెందిన ఒక నగరం, ఇది మక్కా నుండి 5 రాత్రుల ప్రయాణ దూరంలో సముద్రపు అంచున గలదు. వారికి అక్కడ ఇబ్నే దఘిన్న కలిసాడు. అతడు ఖారఅ తెగకు చెందిన నాయకుడు. అతడు ఈ విధముగా అడిగారు. ఓ అబూబకర్ రజి! ఎక్కడికి వెళుచున్నావు? అని అడిగారు. హజ్రత్ అబూబకర్ రజి నా జాతి ప్రజలు నన్ను వెళునట్లు చేసింది. కావున నేను వివిధ ప్రాంతాలలో తిరుగుచూ నా దేవున్ని ప్రార్ధించుకోవాలని నిశ్చయించుకున్నాను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఇబ్నే దఘిన్న ఇలా అన్నాడు: నీ లాంటి వ్యక్తి తనకు తానుగా తమ ప్రాంతం నుండి వెళ్ళిపోకూడదు. అతనిని ఎవరు వెళ్ళగొట్టకూడదు. కనుమరుగైన సద్గుణాలను నీవు ఆచరింపజేస్తున్నావు. సహృదయముతో వ్యవహరిస్తుంటావు. ఆలసిప బతుకుల భారాన్ని మోస్తుంటావు. ఆతిథ్య మర్యాదలు చేస్తుంటావు. కష్టాలలో ఉన్నవారని ఆదుకుంటావు. మరొక చోట అనువాదంను ఇలా కూడ చేశారు: నిస్సహాయులకు ఆర్జించి పెడతావు, బంధువు మిత్రువులతో మర్యాధగా వ్యవహరిస్తుంటావు. అనాధలను ఆదుకుంటావు. ఆతిథ్యం ఇస్తావు, కష్టాలలో ఉన్నవారికి సహాయంను చేకూర్చుతావు అని కొనియాడాడు. ఆపై మరల ఇలా అన్నాడు. నేను నీకు అభయాన్ని కల్పిస్తాను. కావును నీవు నీ నగరానికి బయలుదేరుము. అక్కడే నీ దేవున్ని ప్రార్ధించుకొనుము. అలా ఇబ్నే దఘిన్నా హజ్రత్ అబూబకర్ రజిను వెంటతీసుకొని మక్కాకు వచ్చారు. అవిశ్వాసులైన ఖురైష్ నాయకులను కలిసాడు. అబూబకర్ ఎంతో గొప్పవ్యక్తి. కావున ఇలాంటి వారిని తమ నగరాల నుండి వెళ్ళగొట్టకూడదు, వెళ్ళనీయకూడదు. కనుమరుగైన సద్గుణాలను ఆచరింపజేస్తున్న ఈ గొప్ప వ్యక్తిని మీరు మీ నగరంలో నుండి వెళ్ళగొట్టుదురా?. వారు కరుణాతత్వంను కల్గియున్నారు. ఆలసిన వారి భారాన్ని మోస్తారు, ఆతిథ్యం ఇస్తారు, కష్టాలలో ఉన్నవారికి సహాయం చేస్తారు. అప్పుడు ఖురైషులు ఇబ్నే దఘిన్న అభయాన్ని స్వీకరించి హజ్రత్ అబూబకర్ రజికు రక్షణ కల్పిస్తామంటారు. కాని ఇబ్నే దఘిన్నాతో ఇలా అంటారు. నీవు అబూబకర్‌కు నచ్చజెప్పుము. వారు తమ ప్రార్ధనలను వారి ఇంట్లోనే చేసుకొమ్మనుము, ఇంట్లోనే నమాజ్‌ను సల్పుమనుము. తనకు ఇష్టం వచ్చినట్లు నడుచుకొమ్మను. కాని వారు తమ ప్రార్ధనలు మరియు ఖుర్‌ఆన్ పారయణం ద్వారా ఎలాంటి బాధను కల్గించకూడదు, గట్టిగా పారయణం చేయకూడదు. ఎందుకనగా వారు మా పిల్లలను, మా భార్యలను ఎక్కడ మారభ్రష్టులను చేస్తారో అనే భయం మాకున్నది. ఇబ్నే దఘిన్నా హజ్రత్ అబూబకర్ రజికు ఈ విషయాలను గూర్చి తెలియజేయగా, వారు రజి తమ దైవాన్ని ఆరాధించుకోవడం ప్రారంభించారు, తమ ఇంట్లో కాకుండా మరెక్కడ కూడ ప్రార్ధనలను, ఖుర్‌ఆన్ పారయణాన్ని గట్టిగా చదివేవారు కాదు. కాని కొంత కాలం తరువాత హజ్రత్ అబూబకర్ రజికు ఒక ఆలోచనల వచ్చింది. ఫలితముగా వారు తమ ఇంటి ముంగిలిలో ఒక మస్జిద్‌ను ఏర్పాటు చేసుకున్నారు. అనగా నమాజ్ సల్పునట్టి ప్రాంతం. ఖాళి ప్రాంతంలో ఏర్పాటు చేసుకున్నారు. అక్కడే నమాజ్ చదివేవారు, అక్కడ ఖుర్‌ఆన్ మజీద్ పారయణం చేసేవారు. వారి చుట్టు అన్యారాధుల పిల్లలు, మహిళలు ఏకమయ్యేవారు. వారు ఆశ్చర్యపోయేవారు. అనగా హజ్రత్ అబూబకర్ రజిను చూసి ఆశ్చర్యపోయేవారు. హజ్రత్ అబూబకర్ రజి చాలా ఎక్కువగా ఏడుస్తుండగా వారు చూసి ఆశ్చర్యపోయేవారు.

వారు ఖుర్‌ఆన్‌ను పారాయణం చేస్తున్నప్పుడు కన్నీరును ఆపుకునేవారు కాదు. ఈ స్థితి ఖురైషుల అన్యారాధుల నాయకులకు సమస్యగా మారింది. అందుకని వారు ఇబ్నే దఘిన్నా ను పిలిపించారు. అతడు వారి వద్దకు రాగానే వారు అతనితో ఇలా అన్నారు. మేము అబూబకర్ కు తన ఇంట్లోనే ప్రార్ధనలు చేసుకొమ్మని, పారాయణం చేసుకొమ్మనే నిబంధనలతో అభయాన్ని కల్పించాము. కాని వారు ఆ నిబంధనను ఏ మాత్రం లెక్కచేయడం లేదు. పైగా తన ఇంటి ప్రాంగణంలో మస్జిద్‌ను ఏర్పాటు చేసుకున్నారు, నమాజ్‌ను మరియు ఖుర్‌ఆన్‌ను గట్టిగట్టిగా చదువుచున్నారు. కావున వారు మా భార్య పిల్లలను ఎక్కడ పరీక్షలో పడవేస్తారనే భయం మాకు పట్టుకున్నది. కావున నీవు వారి వద్దకు వెళ్ళి ఒకవేళ వారు తమ ఇంట్లోనే నమాజ్ మరియు ఖుర్‌ఆన్‌ను పారాయణం చేసుకున్నచో సరే, అలా కాకుండా నేను గట్టిగానే చదువుతాను, అందరి ముందు చదువుతాను అని భీష్మించి కూర్చున్నచో మీరు మీ అభయాన్ని వెనుకకు తీసుకోండి. మేము ఎన్నడు కూడ అబూబకర్‌ను బహిరంగముగా, గట్టిగా చదువుటకు అనుమతించము . పైగా మేము నీ అభయాన్ని తెంచామనే ఆపకీర్తి మాకు కలుగవద్దు. హజ్రత్ ఆయిషా రజి ఇలా అన్నారు. ఇబ్నే దఘిన్నా అబూబకర్ రజివద్దకు వచ్చి ఇలా అన్నారు. నేను మీకు అభయాన్ని కల్పించడానికి

విధించిన షరతును గూర్చి మీకు కూడ గుర్తుండే ఉంటుంది. కావున మీరు ఆ నిబంధనకు లోబడి నడుచుకోండి లేదా మీరు నా అభియాన్ని నాకు తిరిగి ఇచ్చేయండి . నేను ఒక వ్యక్తికి అభయాన్ని కల్పించినప్పుడు ఆ వ్యక్తి నిబంధనలను ఉల్లంఘించాడని అరబ్‌లు మాట్లాడుకోవడాన్ని నేను ఇష్టపడను. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి అలాగైనచో నేను మీ అభయాన్ని మీకే తిరిగి అప్పగిస్తున్నాను, నేను కేవలం అల్లాహ్ అభయంలో ఉండటానికి ఇష్టపడుతాను అని సమాధానం ఇచ్చారు.

(సహి బుఖారిచ కితాబుల్ కాఫాలతు, బాబ్ జివారి అబీ బక్‌రిన్ ఫి అహదిన్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లమ వ అఖ్‌దిహి హదీస్ సంఖ్య 2297)( సహి బుఖారి, అనువాదం సంపుటి 4, పుట 276, నజారత్ ఇషాఅత్ రబ్వా)(ఫరహంగ్ సీరత్ పుట 57).

హజ్రత్ అబూబకర్ రజిను తమ ఇంటి ప్రాంగణంలోనే మస్జిద్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయాన్ని గూర్చి సహి బుఖారి విశ్లేషణ అయినా ఉమ్దతుల్ ఖారిలో ఈ విధముగా పేర్కొన్నారు.: ఈ మస్జిద్ ఇంటి గోడల వరకు విస్తరించి ఉన్నది. ఇస్లాం ప్రారంభమైన తరువాత ఏర్పాటు చేసిన మొదటి మస్జిద్ ఇది.

(ఉమ్దతుల్ ఖారి, సంపుటి 12, పుట 185, కితాబుల్ కఫాల బాబ్ జవాహిర్ అబూబకర్ ఫి అహదిన్నబి (స) హదీస్ 2297)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా ఇలా తెలిపారు: అబూబకర్ వారి వ్యక్తిత్వం పట్ల మక్కా వాసులందరు కృతజ్ఞతులై, ఉపకారం పొందిన వారలై ఉన్నారు. వారు సంపాధించిన దానితో బానిసలను విడిపించుటకు ఖర్చు చేసేవారు. ఒకసారి వారు రజి మక్కాను వదిలి వెళ్ళుచున్నారు. మార్గమధ్యలో ఒక నాయకుడు కలిసాడు. అబూబకర్ నీవు ఎక్కడికి వెళ్ళుచున్నావు? అని అడిగాడు. అందుకు వారు రజి ఈ నగరంలోనాకు ప్రశాంతత లేదు. కావున నేను మరొక నగరానికి వెళ్ళుచున్నాను. అందుకు ఆ నాయకుడు నీ లాంటి వ్యక్తి ఈ నగరాన్ని వదిలి వెళ్ళినచో ఆ నగరమే నాశనమవుతుంది. నేను నీకు అభయాన్ని ఇస్తాను. కావున నీవు ఈ నగరాన్ని వదిలి వెళ్ళకుము అని అన్నాడు. అలా వారు రజి ఆ నాయకుడి అభయంతో తిరిగి వచ్చారు. వారు రజి ఉదయం వేళ మేల్కొనేవారు, ఖుర్‌ఆన్ పఠించేవారు. అరబి భాషలో ఉన్నందున్న మహిళలు, పిల్లలు అందరు అర్థం చేసుకోసాగారు. వినేవారు తప్పకుండా ప్రభావితులయ్యేవారు. ఈ విషయం వ్యాపించగా ఇలాగే కొనసాగినచో అందరు ధర్మ భ్రష్టులవుతారు అని మక్కాలో అలజడి మొదలైంది. అనగా ఖుర్‌ఆన్ కరీంను విని, వారి భక్తి పారవశ్యంను చూసి ప్రజలు ధర్మభ్రష్టులవుతారు.

నేడు అహ్మదీయులది కూడ ఈ పరిస్థితియే నెలకొన్నది. ప్రత్యేకించి పాకిస్తాన్‌లో. అహ్మదీయులు ఖుర్‌ఆన్ చదవడం మరియు నమాజ్ చేయడంను చూసినచో చేసేవారు ధర్మభ్రష్టులవుతారు. అందుకే అహ్మదీయులు ఖుర్‌ఆన్ మరియు నమాజ్‌లను చదవకూడదని కఠిన శిక్షలు విధిస్తున్నారు.

మొత్తానికి మరల వ్రాసారు: చివరికి ప్రజలు ఆ నాయకుడి వద్దకు చేరకున్నారు. నీవు అతనికి ఎందుకు అభయాన్ని ఇచ్చావు? అని నిలదీశారు. అప్పుడు ఆ నాయకుడు హజ్రత్ అబూబకర్ రజి వద్దకు వచ్చి మీరు ఇలా బహిరంగముగా ఖుర్‌ఆన్ ను చదవకండి, మక్కా ప్రజలు అయిష్టాన్ని చూపుతున్నారు అని అన్నాడు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి అలాగైనచో నీ అభయాన్ని నీవు తిరిగి తీసుకొనుము , నేను అలా చేయకుండా ఉండలేను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ నాయకుడు తన అభయాన్ని వెనుకకు తీసుకున్నాడు.

(తఫ్సీరే కబీర్, సంపుటి 10, పుట 327)

షిఅబి అబీ తాలిబ్‌లో కూడ హజ్రత్ అబూబకర్ రజి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా ఉన్నారు. మక్కాకు చెందిన ఖురైష్‌లు దైవ ఏకత్వపు సందేశాన్ని అడ్డుకోవడానికి సాధ్యమైన అన్ని రకాల ప్రయత్నాలను చేశారు. కాని వారికి అన్ని వైపుల నుండి నిరాశ నిసృహలు కనిపించడంతో వారు ఒక ప్రణాళిక ప్రకారం బనూ హాషిం మరియు బనూ ముత్తలిబ్‌తో సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ ఆంశంను గూర్చి సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఈ విధముగా వ్రాసారు: " ఖురైష్....లు ఒక కుట్రలో భాగంగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు బనూ హాషం మరియు బనూ ముత్తలిబ్‌కు చెందిన సభ్యులందరితో తెగతెంపులు చేసుకోవాలని తీర్మాణం చేసుకున్నారు. ఒకవేళ వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కంటికి రెప్పల చూసుకోవడంను వీడనిచో వారందరని ఒకచోట బంధించి నాశనం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే వారు నబ్వీ 7 సంవత్సరం, మొహర్రం మాసంలో ఒక క్రమబద్ధమైన ఒప్పందాన్ని అనగా ఎవరు కూడ బనూ హాషిమ్ మరియు బనూ ముత్తలిబ్ వంశీయులతో సంబంధాలను, బంధుత్వాలను కొనసాగించకూడదని, వారికి ఎవరు కూడ ఏ వస్తువును అమ్మకూడదని, వారిని నుండి ఎవరు కూడ ఏ వస్తువును కొనుగోలు చేయకూడదని, వారి వద్దకు ఎలాంటి అహార పదార్థాలు చేరనీయకూడదని, వారితో ఎలాంటి సంబంధాలను పెట్టుకోవడద్దని వ్రాసుకున్నారు." కొన్ని చోట్ల అహ్మదీయులతో కూడ ఈ విధముగానే వ్యవహరించబడుచున్నది. మొత్తానికి అందులో ఇలా వ్రాసి ఉన్నది. "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను వీడి, వారి (స)ని ఖురైష్‌లకు అప్పగించనంత వరకు కొనసాగుతుంది. ఈ ఒప్పందంలో ఖురైష్‌లతో పాటు బనూ కినాన తెగవారు కూడ పాల్గొన్నారు. క్రమబద్ధముగా వ్రాసుకున్నారు. అన్ని తెగలకు చెందిన ముఖ్య నాయకులందరు దానిపై సంతకాలు చేశారు. దానిని వారు తమ జాతి ప్రత్యేక ఒప్పందంగా భావిస్తు కాబా గోడకు వ్రేలాడదీసారు. ఫలితముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు బనూ హాషిం మరియు బనూ ముత్తలిబ్‌కు చెందిన ముసల్మానులు, ముస్లిమేతరులు అందరు (కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిన్నాన్న అబూలహబ్ తనలో దాగి ఉన్న ద్వేషం వలన అతడొక్కడే ఖురైష్‌లకు తోడుగా నిలిచాడు) షిఅబ్ అబి తాలిబ్‌లో ఒక పర్వతపు గుహవలే ఉన్న ప్రాంతంలో వారు తలదాచుకున్నారు. ఆ విధముగా ఖురైష్‌కు చెందిన రెండు పెద్ద తెగల ప్రజలు మక్కా సంస్కృతి, సంప్రదాయాలకు దూరమైపోయింది. బనూ హాషిమ్ వంశానికి చెందిన షుఅబ్ అబీ తాలిబ్ గుహలో ఖైదీల వలే కట్టడి చేయబడ్డారు. ఆ సమయంలో మక్కాలో ఉన్నటు వంటి అతి తక్కువ ముసల్మానులు వారు మాత్రం హుజూర్ (స)కు తోడుగా నిలిచారు." (సీరత్ ఖాతమున్నబియ్యీన్, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు రజి, పుట 166)

ఆ కష్టకాలంలో కూడ హజ్రత్ అబూబకర్ రజి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను వీడలేదు. ఈ విషయాన్నే హజ్రత్ షా వలి ఉల్లాహ్ రహ్మాహుల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపారు. " ఖురైష్‌లు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇబ్బందులకు, బాధలకు గురి చేయుటకు ఏకమైనప్పుడు వారందరు కలసి ఒక ఒప్పందాన్ని వ్రాసుకున్నారు. హజ్రత్ సిద్దీఖ్ రజి ఆ కష్టకాలంలో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా నిలిచారు. ఆ క్రమంలోనే ఈ ఘటనను గుర్తు చేసుకుంటూ అబూతాలిబ్ ఈ పద్యాన్ని పలికారు.

హుం రజూఊ సహ్‌ల బ్‌న బైయిజాఅ రాజియన్
ఫసుర్ర అబూబక్‌రిన్ బిహా వ ముహమ్మదు

వారు సహ్‌ల్ బిన్ బైజాను సంతోషపెట్టడం కోసం తిరిగి పంపించినప్పుడు అబూబకర్ రజి మరియు ముహమ్మద్ (స) ఆనందించారు.

(ఇజాలతుల్ అఖ్ఫా రచయిత హజ్రత్ షా వలి ఉల్లాహ్ ఉర్దూ అనువాదం. ఇష్తియాఖ్ అహ్మద్ దేవబంది, పుట 39-40, ఖదీమి కుతుబ్ ఖాని ఆరామ్ బాఘ్ కరాచి) (సయ్యదినా సిద్దీఖ్ అక్బర్ రజి కే షబ్ వ రోజ్ పుట 30)

అనగా మక్కాకు చెందిన ఖురైష్‌లు ఈ వెలివేసిన ఒప్పందాన్ని రద్దుచేసినప్పుడు అబూతాలిబ్ పలికినటు వంటి కవిత్వాలలో ఒకటి పైన పేర్కొనబడిన కవిత్వం. వెలివేసిన ఒప్పందం రద్దుకాగానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అబూబకర్ రజి ఇరువురు ఆనందించారు.

" **ఘులిబతి ర్రూము** " భవిష్యవాణి మరియు దానిపై హజ్రత్ అబూబకర్ రజి షరతును విధించడంను గూర్చి ఈ విధముగా పేర్కొనబడింది. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో అవతరింపజేసిన అలీఫ్ లాం మీమ్, ఘులిబతిర్రూము ఫి అద్‌నల్ అర్జి సూక్తిని గూర్చి హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు: వారు ఇలా తెలిపారు: ఘులిబత్ మరియు ఘలబత్ వారు ఇలా తెలిపారు. రోమన్‌లపై ఫారసీయులు జయించాలని అన్యారాధులు ఆకాంక్షించేవారు. ఎందుకనగా వీరు మరియు ఫారసీయులు అన్యారాధదులే. కాని ముసల్మానులు మాత్రం ఫారసీయులపై రోమన్‌లు జయించాలని కోరుకునేవారు. ఎందుకనగా రోమన్‌లు దైవ గ్రంథమును పొందినవారు. వారు ఈ విషయాన్ని హజ్రత్ అబూబకర్ రజికు తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజి ఈ విషయాన్ని గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అడిగి తెలుసుకోగా హుజూర్ (స) రోమన్‌లు తప్పకుండా విజయాన్ని సాధిస్తారు అని తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజి ఈ విషయాన్ని వారితో అనగా వ్యతిరేకులకు, అన్యారాధులకు తెలుపగా వారు ఇరువురి మధ్య కొంత కాలాన్ని కేటాయించుకుందాం అని అనుకున్నారు. ఒకవేళ మేము జయించినచో మాకు ఇది మరియు ఇది ఒకవేళ మీరు జయించినచో ఇది మరియు ఇది అని నిబంధనలు పెట్టుకున్నారు. అనగా షరతును విధించుకున్నారు. వారు 5 సంవత్సరాల కాలాన్ని నిబంధనగా పెట్టుకున్నారు. కాని వారు జయించలేదు. ఆ విషయాన్ని వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలుపగా హుజూర్ (స) మీరు ఇంకా ఎక్కువ సమయాన్ని ఎందుకు కేటాయించలేదు అని అన్నారు. కథకుడు ఇలా తెలిపాడు. నా దృష్టిలో హుజూర్ (స) బహుశా 10 సంవత్సరాలు అని భావించవచ్చును. ఇది తిర్మిజికి చెందిన తఫ్సీర్ భాగానికి చెందిన కథనం. (సునన్ తిర్మిజి, అబ్వాబు త్తఫసీర్, బాబ్ వ మిన్ సూరతు ర్రోమ్, హదీస్ 3193).

సహి బుఖారికి చెందిన మరొక కథనములో ఈ విధముగా గలదు: రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం 4భవిష్యవాణులను గూర్చి ప్రస్తావించారు. అవి చాలా గొప్పగా పూర్తిగావించబడ్డాయి. వాటిలో ఈ ఘులిబతిర్రూము అనే భవిష్యవాణి కూడ ఒకటి. ఈ క్రమంలోనే మస్రూఖ్ ఇలా ఉల్లేఖించాడు. మేము హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి వద్ద ఉన్నాము. వారు ఇలా తెలిపారు: ప్రజలు చేసుకున్న ఒప్పందాలకు భిన్నముగా నడుచుకోవడంను చూసి హుజూర్ (స) ఈ విధముగా దుఆ చేశారు. ఓ అల్లాహ్! ఏ విధముగానైతే హజ్రత్ యూసూఫ్ (అ) కాలంలో 7 సంవత్సరాల పాటు కరువు కాటకాలను సంభవింపజేశావో అదే విధముగా వీరిపై కూడ కరువు కాటకాలను సృష్టించుము. ఫలితముగా వారిపై

కరువు కాటకాలు వచ్చాయి. ఆ సమయంలో అన్ని నాశనమయ్యాయి. చివరికి వారు ఎండిన చర్మపు ముక్కలను, చచ్చిన జీవరాశులను, దుర్గందపు శవాలను కూడ తినడం ప్రారంభించారు. వారిలో ఎవరైన ఆకాశం వైపు చూసినచో వారికి కల్గే ఆకలి దప్పికల వలన కేవలం బూడిద మాత్రమే కనిపించేది. ఆ నాలుగు భవిష్యవాణులలో ఇది కూడ ఒకటి. అబూ సుఫ్యాన్ హుజూర్ (స) వద్దకు వచ్చి ఇలా విన్నవించుకున్నాడు. ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మీరు అల్లాహ్ పట్ల విధేయతను చూపమని, బంధువు మిత్రుల పట్ల కరుణా దృక్పథంతో నడుచుకోవాలని ఆదేశిస్తుంటారు. ఇటు చూడండి! మీ జాతి ప్రజలు నాశనమగు చున్నారు. కావున వారి కోసం మీరు అల్లాహ్‌తో దుఆ చేయండి. అందుకు అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపాడు: కావున ఏ రోజునైతే ఆకాశం ఒక స్పష్టమైన దూళిని తీసుకవస్తుందో ఆ రోజు కోసం ఎదురుచూడండి. మేము ఆ కట్టడి చేయు రోజును తీసుక వచ్చిన రోజు మీరు తప్పకుండా ఈ విషయాలను గుర్తుచేసుకుంటారు. మొత్తానికి ఈ కట్టడి చేయు రోజు బదర్ యుద్ధం సమయంలో వచ్చింది. కావున ఆ దూళితో కూడిన శిక్ష, కఠినమైన ముట్టడి మరియు లిజామ కు చెందిన భవిష్యవాణి మరియు రోమ్‌కు చెందిన భవిష్యవాణి అన్నియు పూర్తి గావించబడ్డాయి. ఇది బుఖారికి చెందిన కథనము. (సహి బుఖారి, కితాబుల్ ఇస్తస్ఖా, బాబు దుఆఇ న్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం. ఇజ్అల్‌హా అలైహిం సినీన .. హదీస్ 1007).

ఈ కథనాన్ని విశ్లేషిస్తూ అల్లామా బదరొద్దీన్ అయినీ ఘులిబతిర్రూము కు చెందిన భవిష్యవాణిని గూర్చి ఇలా వ్రాసారు: ఫారిస్ ప్రజలు, రోమన్ ప్రజల మధ్య యుద్ధం జరుగుచున్న తరుణంలో ముసల్మానులు ఫారిస్ ప్రజలపై రోమన్‌లు జయించాలని కోరుకున్నారు. ఎందుకనగా ఫారిస్ ప్రజలు నక్షత్రాలను పూజించేవారు, ఖురైష్‌లకు చెందిన అవిశ్వాసులు కూడ విగ్రహారాథన చేసేవారు. ఈ యుద్ధ విషయంలో హజ్రత్ అబూబకర్ రజి మరియు అబూజహల్ మధ్య షరతును విధించుకున్నారు. అనగా వారు ఏదో ఒక అంశంను తీసుకొని కొన్ని సంవత్సరాల లో పూర్తి అవుతుందని షరతును విధించుకున్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడ బిజ్ఉన్ అనే పదం ఉన్నది. దాని అర్థమేమనగా 7 లేదా 9 సంవత్సరాల కాలమని అర్థం. కావున వ్యవధిని పెంచుకోండి. కావున అతడు మరియు హజ్రత్ అబూబకర్ రజి ఆ విధముగానే వ్యవధిని పెంచుకున్నారు. మొత్తానికి రోమన్ ప్రజలు విజయాన్ని సాధించారు. అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపాడు:

الٓمّٓ ۔ غُلِبَتِ الرُّوۡمُ ۔ فِیۡۤ اَدۡنَی الۡاَرۡضِ وَ ہُمۡ مِّنۡۢ بَعۡدِ غَلَبِہِمۡ سَیَغۡلِبُوۡنَ ۔ فِیۡ بِضۡعِ سِنِیۡنَ ۔ لِلّٰہِ
الۡاَمۡرُ مِنۡ قَبۡلُ وَ مِنۡۢ بَعۡدُ وَ یَوۡمَئِذٍ یَّفۡرَحُ الۡمُؤۡمِنُوۡنَ ۔ بِنَصۡرِ اللّٰہِ (الروم:2 تا6)

అనువాదం: అలీఫ్ లాం మీమ్. అనా అల్లాహు అఅలము అనగా నేను అల్లాహ్‌ను సర్వజ్ఞుడను. రోమ్ నివాసులు ఓడిపోయిరి. సమీప స్థలములో, వారు ఓడిపోయిన తరువాత మరల తప్పక గెలుపొందెదరు. మూడు నుండి తొమ్మిది సంవత్సర కాలము వరకు. ముందు కూడ తరువాత కూడ అల్లాహ్ ఆదేశమే చెల్లును. ఆనాడు విశ్వాసులు (కూడ తమ విజయాలకు) చాలా సంతోషింతురు. మరల షుఅబి ఇలా తెలిపారు. ఆ కాలంలో షరతులు విధించుకోవడం ధర్మబద్ధముగానే భావించేవారు. (ఉమ్దతుల్ ఖారి, షరఅ సహి బుఖారి, సంపుటి 7, పుట46, కితాబు ఇస్తస్ఖా హదీస్ 1007, దారుల్ అహ్‌యా అత్తారసుల్ అరబి 2003).

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఈ అంశంను గూర్చి ఈ విధముగా వ్రాసారు: ఇస్లాం కంటే పూర్వము మరియు ఇస్లాం యొక్క ప్రారంభ కాలంలో ప్రపంచం మొత్తం మీద కేవలం రెండే రెండు శక్తివంతమైన, విస్తారమైన సామ్రాజ్యాన్ని కల్గి యుండేవి. అవి ఫారిస్ సామ్రాజ్యం, రోమన్ సామ్రాజ్యం. ఈ రెండు సామ్రాజ్యాలు కూడ అరబ్‌కు చుట్టు ప్రక్కల ఉండేవి. ఫారిస్ సామ్రాజ్యం అరబ్‌కు ఉత్తరం మరియు తూర్పు దిశలో ఉండేది, రోమన్ సామ్రాజ్యం ఉత్తరం మరియు పశ్చిమ దిశలో ఉండేది. ఆయా రెండు సామ్రాజ్యాల సరిహద్దులు కూడ కలుస్తుంటాయి. కావున అప్పుడప్పుడు ఆ రెండింటి మధ్యలో యుద్ధాలు కూడ జరిగేవి. ఆ కాలంలో కూడ అనగా ప్రస్తవించబడుచున్న కాలంలో ఈ సామ్రాజ్యాలు చాలా శక్తివంతముగా ఉండేవి. భవిష్యవాణి చేసిన కాలంలో. ఫారిస్ సామ్రాజ్యం రోమన్ సామ్రాజ్యాన్ని ఓడించింది. రోమన్ సామ్రాజ్యంలో ఉన్నటు వంటి అనేక ముఖ్య నగరాలను ఆధీనపర్చుకున్నది. రోజు రోజుకు ఆధీన పరంపర కొనసాగుతూనే ఉన్నది. ఖురైష్‌లు విగ్రహారాధకులు. ఫారసీయుల ధర్మం కూడ ఇంచు మించు వీరిని పోలియున్నదే. ఈ కారణం చేతనే ఫారసీయుల విజయంపై మక్కా వాసులు సంబరాలు జరుపుకున్నారు. కాని ముసల్మానులు రోమన్ సామ్రాజ్యం పట్ల సానుభూతికి కల్గి ఉండేవారు. ఎందుకనగా రోమన్ వాసులు క్రైస్తవులు. క్రైస్తవులకు దైవ గ్రంథం లభించడం మరియు హజ్రత్ మసీహ్ నాస్రీ (అ)తో అనుబంధం ఉండడం వలన విగ్రహారాధకులు మరియు గ్రహాలు నక్షత్రాలను పూజించేవారి కంటే ముసల్మానులకే సమీపంగా ఉండేవారు. ఇలాంటి పరిస్థితులలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలా తెల్పిన విషయాన్ని భవిష్యవాణి రూపంలో ఈ విధముగా తెలిపారు. ప్రస్తుతం రోమన్‌లు ఫారసీయుల చేతిలో ఓడిపాయారు. కాని కొన్ని సంవత్సరాల వ్యవధిలోనే మరల వారు ఫారసీలపై విజయాన్ని సాధిస్తారు. ఆ నాడు విశ్వాసులు సంబరాలు జరుపుకుంటారు. ఈ భవిష్యవాణిని విన్న తరువాత ముసల్మానులు ప్రత్యేకించి హజ్రత్ అబూబకర్ రజి మక్కాలో బహిరంగముగా అతి త్వరలో రోమన్‌లు ఫారిసీయులపై విజయాన్ని సాధిస్తారని మా దేవుడు తెలిపాడు అని ప్రకటన చేయసాగారు. అప్పుడు ఖురైష్‌లు ఒకవేళ మీరు చెప్పునది నిజమైనచో పందెం కాయడానికి రండి అని సవాలు విసిరారు. ఆ కాలంలో పందెం కాయకూడదనే నిబంధన లేకుండెను. హజ్రత్ అబూబకర్ రజి అందుకు అంగీకరించారు. జయాపజయాలపై ఖురైష్‌లు మరియు హజ్రత్ అబూబకర్ రజిల మధ్యం కొన్ని ఒంటెలను పందెం కాసారు. ఇందుకు 6 సంవత్సరాల వ్యవధిని నిర్ణయించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలియగా హుజూర్ (స) ఈ విధముగా తెలిపారు. 6 సంవత్సరాల వ్యవధి సరికాదు. అల్లాహ్ తాలా ప్రకారం వ్యవధి బిజ్ఇ సినీన అనే పదాలు గలవు. అరబి లెక్కల ప్రకారం 3 నుండి 9 సంవత్సరాల కాలంగా భావిస్తుంటారు. ఈ ఘటన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ఉన్నప్పుడే, ఇంకా ప్రస్థానం చేయక ముందే చోటు చేసుకున్నది. ఆ తరువాత నిర్ణయిత సమయంలోనే యుద్ధం ఒక్కసారిగా దారి మళ్ళింది. రోమన్‌లు ఫారసీయులను ఓడించి తమ ప్రాంతాలను తిరిగి ఆధీన పర్చుకున్నారు. ఈ ఘటన ప్రస్థానం తరువాత చోటు చేసుకున్నది. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 216-217) ఆ తరువాత రోమన్‌లు పూర్తి స్థాయిలో విజయాన్ని సాదించారు.

ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఈ విధముగా తెలిపారు: " హుజూర్ (స) మక్కాలో ఉన్న రోజులలోనే ఈరానీయులు రోమన్‌లను ఓడించారనే వార్త చాలా వేగంగా వ్యాపించినది. అందుకు మక్కావారు మేము విగ్రహారాధకులమే, ఫారసీయులు విగ్రహారాధకులే అని సంబరాలు జరుపుకున్నారు. ఈరానీయులు రోమన్‌లపై విజయాన్ని సాధించడాన్ని మక్కా వారు శుభసూచకంగా భావించసాగారు. దీని అర్థమేమనగా మక్కా వారు కూడ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పై విజయాన్ని సాధిస్తారు. " ఇలాంటి శుభసూచికాన్ని తీసుకున్నారు. "కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ తాలా ఈ విషయాన్ని ముందే తెల్పినాడు. **ఘులిబతిర్రూము ఫి అద్‌నల్ అర్జి వ హుం మ్మిన్ బఅది ఘలబిహిం సయఘ్లిబూన ఫి బిజ్ఇ సినీన** రోమన్ సామ్రాజ్యానికి సిరియా దేశంలో నిశ్చయముగా ఓటమి లభించినది. కాని ఈ ఓటమిని మీరు శాశ్విత ఓటమిగా భావించకండి. ఓడిపోయిన తరువాత రోమన్‌లు 9 సంత్సరాల వ్యవధిలో మరల జయించెదరు. ఈ భవిష్యవాణి వ్యాపించగానే మక్కావాసులు గట్టి గట్టిగా నవ్వుకున్నారు. చివరికి హజ్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హుతో కొందరు అవిశ్వాసులు 100 ఒంటెలతో పందెం కాసారు. ఇంత ఘోరముగా ఓడిపోయిన తరువాత కూడ రోమన్‌లు మరల విజయాన్ని సాధించినచో మేము మీకు 100 ఒంటెలను ఇస్తాము. ఒకవేళ అలా జరుగనిచో మీరు మాకు 100 ఒంటెలను ఇవ్వాలి అని షరతు విధించుకున్నారు. పరిస్థితులను చూస్తుండగా ఈ భవిష్యవాణి పూర్తి అయ్యే సూచనలు రోజు రోజుకు దూరమవుచుండెను. సిరియాలో ఓటమిని చవి చూసిన రోమన్ సైనికులు ఇతర ప్రాంతాలలో కూడ ఓడిపోతూ, వెనుకకు జరుగుతు వచ్చారు. చివరికి రోమన్ సైన్యం మర్‌మరా సముద్రం అంచుకు చేరుకున్నది. ఖస్తన్‌తనియా తన ఆసియా సామ్రాజ్యం నుండి పూర్తిగా వేరైనది. విశాలమైన రోమన్ సామ్రాజ్యం కేవలం ఒక చిన్న రాజ్యంగా మారిపోయింది. కాని దేవుని వాక్యము పూర్తి గావలసి యుండెను. కావున పూర్తి గావించబడింది. చాలా నిరాశ నిస్పృహలకు గురైన రోమన్ చక్రవర్తి చివరి ప్రయత్నంగా తన సైన్యంతో ఖస్తన్‌తనియా నుండి బయలుదేరినాడు. ఆసియా సరిహద్దు ప్రాంతంలో బసచేసి ఈరానీయులతో ఒక తుది నిర్ణయ విధముగా యుద్ధం చేశాడు. రోమన్ సైన్యం సంఖ్యా మరియు ఆయుధాల పరంగా తక్కువగా ఉన్నప్పటికి పవిత్ర ఖుర్ఆన్ భవిష్యవాణి ప్రకారం ఈరానీయులపై విజయాన్ని సాధించినది. ఈరానీ సైన్యం ఎంతగా పారిపోయిందనగా, ఈరానీయ సామ్రాజ్యపు సరిహద్దులను వీడి చాలా లోపలికి వెళ్ళిపోయింది. ఫలితముగా రోమన్ సామ్రాజ్యపు ఆసియా మరియు ఆఫ్రికా దేశాల భూభాగం మరల ఆధీనపర్చుకున్నారు." (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 445).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ అన్‌హు అబూజహల్‌తో పందెం కాసారు. పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఆ భవిష్యవాణిని షరతుగా కాసారు. **అనగా అలీఫ్ లాం మీమ్ ఘులిబతిర్రూము ఫి అద్‌నల్ అర్జి వ హుం మ్మిన్ బఅది ఘలబిహిం సయఘ్లిబూన ఫి బిజ్ఇ సినీన (అర్రోమ్: 2-5)** ప్రకారం 3 సంవత్సరాలు అని పందెం కాసారు. కాని హుజూర్ (స) భవిష్యవాణిని పరిశీలించి వెంటనే దూరదృష్టితో ఆలోచించి ఆ షరతును మార్చాలని హజ్రత్ అబూబకర్ రజిను ఆదేశించారు. మరల ఇలా తెలిపారు: బిజ్ఇ సినీన్ అనే పదం ముజ్‌మల్ పదం అనగా అది 9 సంవత్సరాల కాలంను సూచిస్తుంది. "

ఇజాలే అవ్‌హాం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 310-311).

ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వివిధ తెగల వారి ముందుకు రావడం, వారికి తమ వాగ్దానంను గూర్చి తెలియజేయడం, హజ్రత్

అబూబకర్ రజి కూడ తోడుగా ఉండడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి.

అల్లాహ్ తాలా తన ధర్మానికి విజయాన్ని చేకూర్చడం కోసం మరియు తన ప్రవక్తకు గౌరవాన్ని కల్పించడం కోసం తన వాగ్ధానాన్ని పూర్తి చేయాలని నిశ్చయించుకున్నాడు. ఈ క్రమంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్ కోసం బయలు దేరుతూ అన్సార్ తెగలైన ఔస్ మరియు ఖజ్‌రజ్‌లను కలిసారు. హుజూర్ (స) హజ్ దినములలో ప్రతి సంవత్సరపు హజ్ రోజులలో ముందుకు వచ్చినట్లుగానే ముందుకు వచ్చారు. ఈ అంశంను గూర్చి ఒక కథనము గలదు: హజ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ రజి ఇలా ఉల్లేఖించారు: అల్లాహ్ తాలా తన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో మీరు తమకు తాముగా అరబ్ తెగల ముందుకు రండి అని ఆదేశించాడు. కావున హజ్రత్ అబూబకర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి మనా వైపు బయలుదేరినారు. అలా వారు ఒక అరబ్ సమూహం వద్దకు చేరుకున్నారు. హజ్రత్ అబూబకర్ రజి ముందుకు వచ్చి వారి రజికి తెగల గూర్చి చాలా కూలంకుశంగా తెలిసినందున మీరు ఏ తెగకు చెందినవారు? అని అడిగారు. అందుకు వారు రబీఅ తెగకు చెందిన వారమని సమాధానం ఇచ్చారు. హజ్రత్ అబూబకర్ రజి మరల రబీఅ ఏ వంశానికి చెందినది? అని అడిగారు. అందుకు వారు జుహల్ వంశానికి చెందినది అని సమాధానం ఇచ్చారు. మరల హజ్రత్ అలీ రజి ఇలా తెలిపారు: ఆ తరువాత మేము ఔస్ మరియు ఖజ్‌రజ్ సమూహాల వద్దకు చేరుకున్నాము. వీరికే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్‌లు అని నామకరణం చేశారు. ఎందుకనగా వారు హుజూర్ (స)కు ఆశ్రయాన్ని కల్పించడంతో పాటు రక్షణను కూడ కల్పిస్తామని అంగీకరించారు. హజ్రత్ అలీ రజి ఇలా తెలిపారు: వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిపై బైఅత్ చేయనంత వరకు మేము అక్కడి నుండి బయలుదేరలేదు.

(షరహ్ జర్కాని, సంపుటి 2, పుట 72-74, జికర్ అర్జ్‌ల్ ముస్తఫా నఫ్సహు అలల్ ఖబాయిల్...... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996)

మరొక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ అలీ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా తన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మీరు మీ తెగల వారికి సందేశాన్ని అందించండి అని ఆదేశించినప్పుడు హుజూర్ (స) సందేశాన్ని అందించే లక్ష్యముతో బయలు దేరినారు. నేను మరియు హజ్రత్ అబూబకర్ రజి కూడ హుజూర్ (స)కు తోడుగా వెళ్ళాము. మేము ఒక సమూహం వద్దకు చేరుకున్నాము. అక్కడ ఎక్కువ నిశబ్ధం మరియు క్రమపద్ధతి కనిపించినది. ప్రజలు కూడ ఉన్నతులుగా, ప్రభావశీలురుగా కనిపించారు. హజ్రత్ అబూబకర్ రజి వారితో మీరు ఏ తెగకు చెందినవారు? అని అడిగారు. అందుకు వారు బనూ షైబాన్ బిన్ సఅలబకు చెందిన వారమని సమాధానం ఇచ్చారు. హజ్రత్ అబూబకర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు చూస్తూ ఇలా అన్నారు. నా తల్లి దండ్రులు మీకు అంకితమైపోవుదురు గాకా!. వీరి తెగలో వీరి కంటే గొప్పవారు మరెవరు కూడ లేరు. వారిలో మఫ్రూఖ్ బిన్ అమర్, ముసన్నా బిన్ హారిస, హాని బిన్ ఖబీసా, నుఅమాన్ బిన్ షరీక్‌లు ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ముందు ఈ సూక్తిని చదివి వినిపించారు.

قُلۡ تَعَالَوۡا اَتۡلُ مَا حَرَّمَ رَبُّکُمۡ عَلَیۡکُمۡ اَلَّا تُشۡرِکُوۡا بِہٖ شَیۡـًٔا وَّبِالۡوَالِدَیۡنِ اِحۡسَانًا ۚ وَلَا تَقۡتُلُوۡۤا اَوۡلَادَکُمۡ مِّنۡ اِمۡلَاقٍ ؕ نَحۡنُ نَرۡزُقُکُمۡ وَاِیَّاہُمۡ ۚ وَلَا تَقۡرَبُوا الۡفَوَاحِشَ مَا ظَہَرَ مِنۡہَا وَمَا بَطَنَ ۚ وَلَا تَقۡتُلُوا النَّفۡسَ الَّتِیۡ حَرَّمَ اللّٰہُ اِلَّا بِالۡحَقِّ ؕ ذٰلِکُمۡ وَصّٰکُمۡ بِہٖ لَعَلَّکُمۡ تَعۡقِلُوۡنَ (الانعام:152)

నీవు ఇట్లనుము: మీ ప్రభువు మీకు నిషేదించినవి నేను మీకు చదివి వినిపిస్తాను రండి. (అనగా) దేనిని అతనికి సమానుడిగా చేయకుడు. తల్లి దండ్రుల పట్ల వినయముగా మెలుగుము. ఆహార కొరత ఏర్పడునని భయపడుచు తన సంతానమును చంపకుడు. మీకును మీ వారికిని ఆహారమిచ్చు వారము మేమే. ప్రత్యక్ష, పరోక్ష సిగ్గుమాలిన కార్యములకు పాల్పడకుము. అల్లాహ్ పవిత్రత నొసంగిన ఏ ప్రాణిని ధర్మబద్ధతతో గాకుండా మరేవిధముగా చంపకుడు. మీరు విజ్ఞతతో వ్యవహరించ వలెనని అతడు మీకు ఈ విధముగా హెచ్చరించుచున్నాడు. (అన్‌ఆమ్: 152)

అందుకు మఫ్రూఖ్ ఇది మనషుల వాక్యములు కావు, ఒకవేళ వీటిని మనషులు రూపొందించినచో మేము తప్పకుండా వాటిని గ్రహించెదము అని అన్నాడు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తిని

اِنَّ اللّٰہَ یَاۡمُرُ بِالۡعَدۡلِ وَ الۡاِحۡسَانِ وَ اِیۡتَآیِٔ ذِی الۡقُرۡبٰی وَ یَنۡہٰی عَنِ الۡفَحۡشَآءِ وَ الۡمُنۡکَرِ وَ الۡبَغۡیِ ۚ یَعِظُکُمۡ لَعَلَّکُمۡ تَذَکَّرُوۡنَ (النحل:91)

చదివి వినిపించారు. అనగా నిశ్చయముగా అల్లాహ్ న్యాయము, మేలు బంధుమిత్రువులకు చేయునట్టి సహాయము, చేయవలెనని ఆదేశించును. సిగ్గుమాలిన, పనికి మాలిన మాటలు, అవిధేయత వంటి వాటి నుండి నిలువరిస్తున్నాడు. మీరు గుణ పాఠమును పొందవలెనని అతడు మీకు ఉపదేశిస్తున్నాడు. (నహల్: 91)

ఈ వాక్యములను విన్న తరువాత మఫ్రూఖ్ ఇలా అన్నాడు. ఓ ఖురైష్ సోదరుడా! అల్లాహ్ ప్రమాణం! నీవు నిశ్చయముగా ఉన్నతమైన సుగుణాల వైపు, సత్కార్యముల వైపు మమ్ము ఆహ్వానిస్తున్నావు. మిమ్ము తిరస్కరించు జాతి మరియు మీకు సల్లల్లాహు అలైహి వసల్లంకు భిన్నముగా పరస్పరం సహకరించుకొను జాతి ఖచ్చితముగా అసత్యమైన జాతియే అగును. ముసన్నా ఇలా అన్నాడు. మేము మీ సందేశాన్ని విన్నాము. ఓ మా ఖురైష్ సోదరుడా! మీరు (స) చాలా ఉన్నతమైన బోధనలను బోధించారు. మీ సంభాషణలు నన్ను అబ్బుర పరిచాయి. కాని కిస్రాతో మేము ఒక ఒప్పందాన్ని వ్రాసుకున్నాము. అదేమనగా మేము ఏ నూతన కార్యాన్ని చేపట్టము, నూతన కార్యాన్ని చేపట్టు ఏ వ్యక్తికి ఆశ్రయాన్ని కల్పించము. బహుశా మీరు ఆహ్వానించుచున్న మార్గము కూడ నూతనత్వాన్ని కల్గియున్నది. కావున ఈ విషయంలో బహుశా కిస్రా అయిష్టతను చూపవచ్చును. ఒకవేళ అరబ్ చుట్టు ప్రక్కల ఉన్న మీ వ్యతిరేకులకు భిన్నముగా మీకు మేము సహాయం అందించాలని , వారి నుండి కాపాడాలని కోరుచున్నచో మేము తప్పకుండా సహకరించెదము. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో మీరు ఏ తప్పుడు వాక్యమును పలుకలేదు. ఎందుకనగా మీరు ఇతర ప్రజల కంటే ఎంతో స్పష్టముగా సత్యాన్ని పలికారు అని అన్నారు.

ఎవరినైతే అల్లాహ్ అన్ని వైపుల నుండి కాపాడునో అతడే అల్లాహ్ ధర్మముపై స్థిరముగా నిలుచును. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి చేతిని పట్టుకొని అక్కడి నుండి లేచి నిలబడ్డారు. ఆపై బయలు దేరినారు. (మఅరుఫతు స్సహాబతు లి అబి నయీం సంపుటి 4, పుట 309-310, కథనము 6382, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

మరొక కథనములో ఈ విధముగా గలదు: హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఈ విధముగా అన్నారు. ఒకవేళ అల్లాహ్ తాలా అతి సమీపంలోనే మిమ్ములను కిస్రా రాజ్యానికి, అధికారానికి వారసులను చేసి, వారి మహిళలపై మీకు అధికారాన్ని కల్పించినచో మీరు అల్లాహ్ ను కొనియాడుచూ అతని పవిత్రను చాటి చెప్పగలరా?. అందుకు వారు దేవుడా! అందుకు మేము సిద్ధముగా ఉన్నాము అని అన్నారు. అనగా వారు ప్రమాణం చేశారు. దేవుని మహత్యం చూడండి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ వాక్యములోని ఒక్కొక్క అక్షరం పూర్తి గావించబడింది. పైగా కిస్రా శక్తికి, అతని అయిష్టతకు ప్రభావితుడై భయపడినటు వంటి మరియు ఇస్లాంను స్వీకరించుటకు ఆలోచనలో పడిన ఆ ముసన్నాయే తరువాత కాలంలో అనగా హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో ఆ కిస్రాతో యుద్ధం చేయుటకు ఇస్లామీయ సైన్యానికి సేనాధిపతిగా ఈ ముసన్నా బిన్ హారిసయే కొనసాగారు. వారే కిస్రా అధికారాన్ని ముక్కలు ముక్కలు చేసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్తలకు అర్హుడైనారు. (సయ్యిదినా అబూబకర్ సిద్దీఖ్ రజి, వ్యక్తిత్వం, కార్య నిర్వాహణ. ఉర్దూ అనువాదం పుట 82-84)

అదే విధముగా మరొక హజ్ సందర్భమును గూర్చి కథనము ఈ విధముగా గలదు. బనూబకర్ బిన్ వాహిల్ హజ్ యాత్ర కోసం మక్కాకు చేరుకున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజితో ఇలా అన్నారు. వారి వద్దకు వెళ్ళుదాము, నన్ను వారికి పరిచయం చేయుము. అనగా ప్రచారం చేద్దాం. హుజూర్ (స) సందేశాన్ని అందించుదాము. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హజ్రత్ అబూబకర్ రజి తీసుకొని వెళ్ళి వారికి పరిచయం చేయగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఇస్లాం సందేశాన్ని అందించారు.

(సీరతుల్ హలబియ్యత్, సంపుటి 2, పుట 7, బాబ్ అర్జ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నఫసహు అలా ఖబాయిలి... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

మిగిలిన ఆంశాలను ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావించెదను.

నేడు నేను అఫ్గానిస్తాన్ అహ్మదీయుల కోసం దుఆ చేయండి అని మీకు తెల్పుచున్నాను. వారు చాలా కష్టముగా జీవిస్తున్నారు. కొందరిని బంధించారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు వారి వారి ఇళ్ళలో ఆందోళనతో ఉన్నారు. ఖైది చేయబడకుండా బయట ఉన్న యువకులు కూడ నిరాశ్రయులైనారు. ఎందుకనగా ఎక్కడ బంధిస్తారో అనే భయం వారిని కూడ పట్టుకున్నది. అల్లాహ్ తాలా వారి సమస్యలను దూరం చేయుగాక!. వారిని వారి కష్టాల నుండి కాపాడుగాకా!.

అదే విధముగా పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయుల కోసం దుఆలు చేయండి. అక్కడ కూడ పరిస్థితులు రోజు రోజుకు దిగజారుతున్నాయి. ఎక్కడో ఒక చోట ఏదో ఒక సంఘటన చోటు చేసుకుంటూనే ఉన్నది. అక్కడి వారు కూడ అహ్మదీయులను బాధిస్తున్నారు.

అదే విధముగా అల్లాహ్ తాలా ప్రపంచీకులకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను గుర్తించు భాగ్యమును కల్పించమని, అన్ని దుష్టత్వములను రూపుమాపమని, ఈ ప్రపంచాన్ని సృష్టించిన సృష్టి కర్తను గుర్తించు బాగ్యమును కల్పించమని సామూహికముగా దుఆలు చేయగలరు.

ఇప్పుడు నేను కొందరు మృతులను గూర్చి ప్రస్తావించి ఆ తరువాత వారి పరోక్ష జనాజ నమాజ్‌లను చదివిస్తాను.

మొదటి ప్రస్తావన అల్ హాజ్ అబ్దుర్రహ్మాన్ ఏనన్ గారిఇ. వీరు ఘానాకు చెందిన వారు. ఘానా మాజి సెక్రటరి ఉమూరే ఆమా మరియు జల్సా సాలాన అధికారిగా కొనసాగారు. 81 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి తల్లిదండ్రులు ఇరువురు అహ్మదీయులు. వారి తల్లి దండ్రులు కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఈజిప్ట్‌లో వారు ఉన్నత విద్యను అభ్యసించారు. అక్కడ ఉన్నత విద్యను అభ్యసించిన తరువాత తమ ఆచరణాత్మక జీవితాన్ని ప్రారంభించారు. ఘానాకు చేరుకొన్న తరువాత వారు అనేక కంపెనీలలో మేనజర్‌గా సేవలందించారు. ఆ తరువాత వారు నైజీరియాలో కూడ సేవలందించారు. ఆ తరువాత వారు స్వయముగా ఒక కంపెనీని ప్రారంభించారు. దానికి కూడ వీరే మేనేజింగ్ డైరక్టర్‌గా కొనసాగారు. చాలా మంచివారు, స్వచ్ఛత గలవారు. జమాఅత్‌కు ఆదర్శవంతమైన సేవలను అందించారు. జీవితమంతయు జమాఅత్ ప్రయోజనాల కోసం తమ ప్రయోజనాలను ప్రక్కకు పెట్టేవారు. వివిధ రకాల పదవులను చేపడుచూ జమాఅత్‌కు సేవలందించారు. ఎల్లప్పుడు అమీరే జమాఅత్ పట్ల విధేయత, ప్రతి పిలుపుకు పలకడంను తమ భాగ్యముగా భావించేవారు. అధికముగా ఉదయం వేళనే మిషన్ హౌజ్‌కు వచ్చి అమీర్‌గారిని కలిసేవారు. అవసరాలను గూర్చి అడిగి తెలుసుకునేవారు. ఒకవేళ ఏదైన జమాఅత్ పని ఉన్నచో ముందుగా దానినే పూర్తి చేసేవారు. ఆ తరువాత తన పనిని చేసుకునేవారు. వీరు గ్రేటర్ అక్రా ప్రాంతానికి చాలా కాలం వరకు సదర్‌గా సేవలందించారు. ఆ తరువాత 89 నుండి 90 వరకు మజ్లిస్ అన్సారుల్లాహ్ సదర్‌గా కొనసాగారు. ఆ తరువాత చాలా కాలం వరకు సెక్రటరి ఉమూరే ఆమాగా సేలందించారు. ఆ తరువాత చాలా కాలం వరకు జల్సా సాలాన అధికారిగా సేవలందించు భాగ్యమును పొందారు. ఆ తరువాత జాతీయ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతి వరకు సేలందించారు.

ఎల్లప్పుడు ఒకరో ఒకరికి సహాయం అందించుటకు ముందుండేవారు. చాలా దాన గుణం కల్గినవారు. కేవలం తన కుటుంబం వరకే సానుభూతిని కల్గి ఉండకుండా వారి దానగుణంను తమ ఆప్తులు, బంధువు మిత్రువులు, సన్నిహితులు మరియు జమాఅత్ సభ్యుల వరకు కూడ ఎలాంటి బేదభావాలు లేకుండా విస్తరించి ఉండేది. జమాఅత్ కొరకు విధేయత గలవ్యక్తివలే, ఖిలాఫత్ కొరకు ప్రాణాలు అర్పించు సైనికుని వలే ఉండేవారు. ఎల్లప్పుడు ఇతర ప్రయోజనాల కంటే జమాఅత్ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చేవారు. ఎన్నడు కూడ ఎలాంటి వ్యతిరేకతలను లెక్కచేయలేదు. తహాజ్జుద్ సల్పేవారు. క్రమం తప్పకుండా తహాజ్జుద్ చదివేవారు. ప్రయాణంలో మరియు ఇంట్లో ఉన్నా ఎక్కడైన తహాజ్జుద్‌ను సల్పేవారు. వసియ్యత్ చేశారు, చందాలు కూడ క్రమం తప్పకుండా చెల్లించేవారు. వారి జ్ఞాపకార్థం వారి భార్యతో పాటు 5గురు కుమారులు, 5గురు కుమార్తెలు గలరు.

ఘానా మురబ్బి గారు హాఫిజ్ ముభష్షిర్ అహ్మద్ గారు ఈ విధముగా వ్రాసారు: వారికి చాలా దూరదృష్టి గలదు. చాలా సంక్షిప్తముగా లాజిక్‌గా మాట్లాడేవారు. సమస్య మూలాలకు వెంటనే చేరుకునేవారు. మరల ఇలా తెలిపారు. బోర్డు సమావేశంలో ప్రతి ఒక్కరు తమ తమ అభిప్రాయాన్ని తెల్పుచున్నారు. ఒక సమస్యను ఇంకా పెంచుతున్నారు. వారు మాత్రం మౌనంగా వింటూనే ఉన్నారు. వారి సమయం వచ్చినప్పుడు వారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెలిపారు. ఈ విషయంలో వర్తమాన ఖలీఫా ఒక తీర్పును ఇచ్చిన తరువాత మరల ఆ ఆంశంపై చర్చించడం భావ్యం కాదు. ఎందుకనగా వర్తమాన ఖలీఫా నుండి తీర్పు వచ్చిన తరువాత మరెవరు కూడ ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తపర్చకూడదు. మనస్పూర్తిగా మనం అందుకు అనుగుణముగా నడుచుకోవాలి. ఇలాంటి స్వచ్ఛమైన వారిని అల్లాహ్ తాలా సుదూర ప్రాంతాలలో కూడ అనుగ్రహించాడు.

రెండవ ప్రస్తావన అజ్‌యాబ్ అలీ ముహమ్మదుల్ జబాలి గారిది. వీరు కొన్ని రోజుల క్రితం మృతి చెందారు ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వీరు ఉర్ధన్ జమాఅత్‌కు చెందినవారు. ఉర్ధన్ సదర్ జమాఅత్ ఈ విధముగా వ్రాసారు. వీరు 2010లో బైఅత్ చేశారు. వీరు తమ ప్రాంతంలో ఒంటరి అహ్మదీయులు. అక్కడి సాంప్రధాయం ప్రకారం అనగా భర్త ఏ మతమును స్వీకరిస్తే భార్య ఆ మతమును స్వీకరిస్తుంది కావున వీరి భార్యకూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించింది. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు అహ్మదియ్యత్ మరియు ఖిలాఫత్ పట్ల మృతునికి పర్వతం వలే పటిష్టమైన విశ్వాసం ఉండేది. అహ్మదియ్యత్‌ను స్వీకరించడం వలన కుటుంబ సభ్యులు మరియు అన్యులు వ్యతిరేకించినప్పటికి వారు స్థిరత్వమును ప్రదర్శించారు. అహ్మదియ్యత్ మరియు ఖిలాఫత్ కొరకు చాలా పౌరుషాన్ని కల్గియుండేవారు. చాలా బలంగా ఎదుర్కొనేవారు. మృతునికి విద్యను నేర్చుకోవాలనే మరియు ప్రచారం చేయాలనే ఆసక్తి చాలా బాగా ఉండేది. కొన్ని సమయాలలో అర్థరాత్రి దాటిన తరువాత కూడ సమస్యలను అడిగి తెలుసుకునేవారు. అలా వారి ఇంట్లో వ్యతిరేకులు మరియు బంధువులతో అనేక ప్రచార సమావేశాలు నిర్వహించడం జరిగింది. మృతుడు మదుమేహ వ్యాధికి గురైనాడు. చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. నిజానికి ఈ వ్యాధియే వారి ప్రాణాలను బలితీసుకున్నది. వారి బంధువులు వారికి ఉన్న ఈ వ్యాధిని గూర్చి “నీవు అహ్మదియ్యత్‌ను స్వీకరించడం వలనే ఈ వ్యాధి వచ్చింది. ఒకవేళ నీవు అహ్మదియ్యత్‌ను వీడినచో ప్రళయదినమున మేము నీ పక్షమున సాక్ష్యాన్ని ఇచ్చేదము” అని అనేవారు. అందుకు కూడ వారు చాలా ఉద్వేకంతో దుఆలు చేసేవారు. ఆ దుఆలలో ఓ అల్లాహ్ ! నీవు నాకు అహ్మదియ్య ముసల్మానుడి స్థితిలోనే మరణాన్ని ప్రసాధించుము అని వేడుకునేవారు.

తదుపరి ప్రస్తావన గౌ॥ దీన్ ముహమ్మద్ షాహిద్ గారిది. వీరు పదవి విరమణులైన మురబ్బి గారు. ప్రస్తుతం కెనాడాలో ఉండేవారు. 92 సంవత్సరాల వయస్సులో గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తండ్రిగారి ద్వారా చేరుకున్నది. వారి తండ్రి గారు 1938లో బైఅత్ చేయు భాగ్యమును పొందారు. 1940లో వారి తండ్రి దీన్ ముహమ్మద్ షాహిద్ గారిని తమ వెంట ఖాదియాన్‌కు జల్సా సాలానలో పాల్గొనడానికి తీసుకవెళ్ళారు. అక్కడ వారి తండ్రిగారు ఖాదియాన్‌లోని విద్యా విధానం చూసి పరిసరాలతో ప్రభావితులై తన కుమారుడికి చదువు పట్ల ఉన్న ఆసక్తిని గుర్తించి 11 సంవత్సరాల వయస్సులో దీన్ ముహమ్మద్ షాహిద్ గారిని హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్‌హాఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి పర్యవేక్షణలో వదిలి వెళ్ళారు. దీన్ ముహమ్మద్ గారు అక్కడే విద్యాభాసంను పూర్తి చేశారు. 1953లో వారు జామిఅ అహ్మదియ్య నుండి షాహిద్ డిగ్రిని పొందారు. పాకిస్తాన్‌లోని అనేక ప్రాంతాలలో మురబ్భిగా సేవలందించారు. 3 నుండి 4 సంవత్సరాల వరకు దీవులలో, ఫజిలో మిష్నరి ఇంచార్జ్‌గా సేవలందించు భాగ్యమును పొందారు. రబ్వాలో చాలా కాలం పాటు ప్రెస్ సెక్రటరిగా కూడ సేవలందించారు. వారు 4 పుస్తకాలను రచించడంతో పాటు అనేక వ్యాసాలను వ్రాయు భాగ్యమును కూడ పొందారు. ప్రచారం చేయాలనే ఉత్సాహం వారికి అధికముగా ఉండేది. నూతన విధానాలను అనుసరించేవారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు వసియ్యత్ చేశారు. వారి జ్ఞాపకార్థం వారి భార్యతో పాటు 2 కుమారులు, 3 కుమార్తేలు ఉన్నారు.

తదుపరి ప్రస్తావన మియాం రఫీఖ్ అహ్మద్ గారు, జల్సా సాలాన కార్యాలయపు సేవకులు. వీరు 87 సంవత్సరాల వయస్సులో కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి తండ్రిగారి పేరు కీ॥శే॥ మియాం బషీర్ అహ్మద్ గారు. పాకిస్తాన్ ఏర్పడడానికి ముందే వారు ఖాదియాన్ నుండి కోయిటాకు వలస వచ్చారు. అక్కడ వీరి తండ్రిగారికి కోయిటా జమాఅత్ అమీర్‌గా సేవలందించు భాగ్యము లభించినది. మియాం రఫీఖ్ గారి కుటుంబంలో అహ్మదియ్యత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు మరియు వారి తాతాగారైన హజ్రత్ డాక్టర్ అబ్దుల్లాహ్ గారి ద్వారా చేరుకున్నది. మియాం రఫీఖ్ గారు లాహెూర్‌లోని ఇంజనీరింగ్ కాలేజిలో 1960లో మెకానికల్ ఇంజనీరింగ్‌లో బి. ఎస్. సి ని పూర్తి చేశారు. ఆ తరువాత వివిధ శాఖలలో పని చేశారు. ఆ తరువాత తంజానియాకు వెళ్ళారు. సుమారు 10 సంవత్సరాల పాటు తంజానియలో గడిపారు. అక్కడ కూడ కొంత కాలం పాటు ఏదో కంపెనిలో పని చేస్తూ విద్యను అభ్యసించారు. అదే విధముగా తంజానియాలో కూడ వీరు సెక్రటరి మాల్‌గా సేవలందించు భాగ్యమును పొందారు. 1985లో వారు వఖ్ఫే ఆర్జి గా జల్సా సాలాన కార్యాలయంలో సేవలందించడం ప్రారంభించారు. ఆ తరువాత 1987 నుండి జల్సా సాలాన కార్యాలయంలో ఉధ్యోగిగా క్రమబదీకరించడం జరిగింది. ఆ తరువాత 1989 లో (ఎనబై తొమ్మిది నుండి) జీవితాన్ని అంకితం చేస్తూ జల్సా సాలాన కార్యాలయం రబ్వాలో టెక్నికల్ శాఖలో టెక్నికల్ పర్యవేక్షకుడిగా సేవలందించడం ప్రారంభించారు. అలా వారి చివరి క్షణాల వరకు ఈ స్థాయిలోనే సేవలందిస్తూ వచ్చారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ గారు వారికి సంబంధం చూడగా, మౌలాన అబుల్ అతా గారు వారి వివాహం జరిపించారు. వీరికి అల్లాహ్ తాలా 3 ముగ్గురు కుమారులు, ఒక కుమార్తెను అనుగ్రహించాడు.

వారి కుమారుడు ఈ విధముగా వ్రాసాడు: ఒకవేళ ఎక్కడైన జమాఅత్‌ను గూర్చి తప్పుగా మాట్లాడుకొనుచున్నచో వెంటనే వారు వారిని అడ్డుకునేవారు, అలా మాట్లాడుకోకూడదని హెచ్చరించేవారు. ఖిలాఫత్ పట్ల వారికి అమితమైన ప్రేమాభిమానాలు ఉండేవి. ఒకసారి కుటుంబ సభ్యులు లేదా ఇంటికి వచ్చిన అతిథి వారితో మీకు జమాఅత్ ఇచ్చిన ఇళ్ళు చాలా చిన్నదిగా ఉన్నది, ఒకవేళ మీరు అడిగి చూసినచో పెద్ద ఇళ్ళును కేటాయిస్తారు కదా? అని అన్నాడు. అందుకు వారు ఒకవేళ జమాఅత్ నన్ను ఒక గుడారంలో నివాసం ఉంచిన నేను అందులోనే ఉంటాను, ఎలాంటి అభ్యర్థనలు చేయను అని సమాధానం ఇచ్చారు. మరల వారి కుమారుడు ఈ విధముగా వ్రాసాడు: కొంత మంది పేదలకు ఎవరికి తెలియకుండా సహాయం చేసేవారనే విషయం మా తండ్రిగారి మరణం తరువాతనే మాకు తెలిసింది. వారి చిన్న కుమారుడు ఇలా తెలిపాడు. వారు తహాజ్జుద్‌ను సల్పేవారు. పవిత్ర ఖుర్‌ఆన్‌ను తో చాలా అనుబంధాన్ని పెంచుకున్నారు. సున్నిత మస్థత్వం, ప్రేమతో కూడిన పలకరింపు, నమ్మకస్తులు, సత్యవంతులు, ఇలాంటి ఎన్నో విశిష్టతలను కల్గిన వారు. తండ్రిగారిలో వర్తమాన ఖలీఫా పట్ల విధేయత, వినమ్రత, జీవిత సమర్పిత వాగ్దానమును నెరవేర్చు ఉత్సాహం అసాధారణముగా కనిపించేవి.

నేను కూడ వారిలో చూశాను. ఎంతో మంచి మనస్థత్వం గలవారు. ఎంతో వనమ్రతతో పనిచేసేవారు. విధేయతతో తన బైఅత్ వాక్కును నెరవేర్చినారు.

అదే విధముగా వారు జమాఅత్ నగదును కాపాడడానికి ఎల్లవేళల

ప్రయత్నించేవారు. ఏ విధముగా తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాన్ని పొందాలి అని బాగా ఆలోచించేవారు. వారు రొట్టెలు చేసే కొన్ని మిష్నులను కూడ తయారు చేశారు. ఇందుకోసం వారు రబ్వాలో చాలా కృషి చేశారు. మరల ఇలా వ్రాసారు: కష్టాలలో, ఇబ్బందులలో కూడ నేను ఎల్లప్పుడు వారిలో సహనం, మనోధైర్యాన్ని చూసేవాడిని. ఎక్కువ సమస్యలు, ఇబ్బంధులు ఎదురైనచో వారు ఖుర్ఆన్ కరీంను పఠించేవారు. అనారోగ్య సమయం నుండి మరణం వరకు ఎన్నడు కూడ ఏ కొద్ది బాధను కూడ బహిర్గతం కానివ్వలేదు. ప్రతి పనిని వారు ఎంతో నమ్మకంగా, ఉత్సాహ వంతంగా పూర్తి చేసేవారు. ఈ విషయాన్ని ఇంతకు ముందే తెలిపాను.

తదుపరి ప్రస్తావన ఖానిత జఫర్ గారిది. వీరు ఎహ్సానుల్లాహ్ జఫర్ మాజి అమీరే జమాఅత్ అమెరికా గారి శ్రీమతి. కొన్ని రోజుల క్రితం కారు దుర్ఘటనలో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు 1941లో జన్మించారు. వీరి తండ్రిగారు చైద్రీ అజీమ్ అలీ గారు రిటైర్డ్ శెషన్ న్యాయమూర్తి. వీరి తాతా గారు చౌద్రీ ఫఖీర్ ముహమ్మద్ గారికి దేశ విభజన తరువాత వెంటనే నాజిర్ ఉమేరే ఆమాగా సేవలందించు భాగ్యము లభించనది. ఎన్నో విశిష్టతలు గల మరియు ఎల్లప్పుడు సంతోషంగా ఉండే మహిళ. ఖిలాఫత్ పట్ల ఎల్లప్పుడు విధయతతో ఉండేవారు. ఈ విధేయతను వారు చాలా గొప్పగా ప్రదర్శించారు. మృతిరాలికి ఖుర్ఆన్ పారాయణం పట్ల చాలా ఎక్కువ ప్రేమాభిమానాలు ఉండేవి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల చాలా అభిమానం కల్గిఉన్నారు. తమ పిల్లలకు కూడ ఈ ప్రేమానురాగాలను, అభిమతాలను అలవర్చినారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు. వీరి జ్ఞాపకార్థం వీరి భర్తతో పాటు ఇద్దరు కుమార్తేలు గలరు. వీరి ఒక నవయువకుడు కొన్ని సంవత్సరాల క్రితం దుర్ఘటనలో మృతి చెందాడు. ఎంతో సహనంతో వారు ఆ బాధను భరించారు.

ఇనాముల్ హఖ్ కౌసర్ అస్ట్రేలియా మురబ్బి గారు ఇలా తెలిపారు. వీరు అమెరికాలో ఉన్నప్పుడు ఖుర్ఆన్ కరీం తరగతులు నిర్వహించారు. వాటిలో వీరు క్రమం తప్పకుండా పాల్గొనేవారు. చాలా దూరం ప్రయాణించి వచ్చేవారు. వీరు పి ఎచ్‌డి డాక్టర్. కాని మనస్థత్వంగా చూసినచో చాలా సాధారణ స్వభావం గలవారు. ఎలాంటి గర్వం లేదా ప్రదర్శనకారి తత్వం వారిలో కనిపించేది కాదు. పేదవారికి, నిస్సహాయులకు సహాయం అందించేవారు. ముబల్లిఘీన్ పట్ల ఒక కరుణా స్వభావ తల్లివలే వ్యవహరించేవారు. చాలా గౌరవంగా, మర్యాధగా నడుచుకునేవారు. ఎంతో విధేయతతో పనులు చేసేవారు. చెప్పులు విడిచే ప్రాంతంలోనే చెప్పులను విడవండి అని పదే పదే మహిళలకు సూచించేవారు. ఒకవేళ ఎవరైన బయట విడిచినచో స్వయముగా వారే చెప్పుల స్టాండ్‌లో సర్ధి పెట్టేవారు. ఇవియే గాకుండా మస్జిద్‌ను శభ్రం చేయడం వంటి శ్రమాధాన కార్యక్రమాలను కూడ ఎంతో వినయంగా చేసేవారు. ఎలాంటి గర్వంను, ప్రదర్శనకారిని ప్రదర్శించేవారు కాదు. చాలా సాధారణమైన దుస్తువులను ధరించేవారు. చాలా గొప్పగా వ్యవహరించేవారు. ఎవరి పట్ల ఎలాంటి కోపాన్ని కల్గియుండేవారు కాదు. ప్రతి ఒక్కరితో చాలా గొప్పగా నడుచుకునేవారు. ఖిలాఫత్ నుండి ప్రకటించబడే ప్రతి తహ్‌రిక్‌పై లబ్బేక్ అనేవారు.

అల్లాహ్ తాలా మృతులందరిని మన్నించుగాకా!, వారి స్థాయిని పెంచుగాకా! వారి సంతానాన్ని వారి అడుగుజాడలో నడుచునట్లు చేయుగాకా! (ఆమీన్).

---

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు దుఆలు చేయమని ఎంత అద్భుతముగా నచ్చుజెప్పారో చూడండి. ఈ హితోపదేశం మనందరికి మార్గదర్శకం. ఇందులోనే మన విజయాలన్ని గలవు.

మనం ఖిలాఫత్ నీడలో ఉండడం నిజంగా మన అదృష్టం. నేటి కాలంలో ముసల్మానులు నలువైపుల నుండి అల్లరులు, అలజడులలో చిక్కుకున్నారు. కాని మనం ఖిలాఫత్ లాంటి పటిష్టమైన కోటలో సురక్షితముగా ఉన్నాము. కావున మనం వర్తమాన ఖలీఫా పట్ల పూర్తి వినయంను, విధేయతను ప్రదర్శిస్తూ వారి విధేయులమైపోవాలి. అప్పుడే మనం ఖిలాఫత్ శుభములను పొందగలము. చివరిలో సయ్యిదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఒక ఉపదేశాన్ని మీ ముందు వినిపిస్తున్నాను. హుజూర్ ఇలా తెలిపారు:

"గుర్తుంచుకోవలసిన విషయమేమనగా నేడు దేవుని త్రాడుగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యక్తిత్వం మన ముందు ఉన్నది. వారి బోధనలను ఆచరించవలెను. ఖిలాఫత్‌తో అనుసంధానమై ఉండడం కూడ మిమ్ములను పటిష్టపర్చును. ఖిలాఫత్‌యే మీ ఐక్యతకు మూలం. ఖిలాఫత్‌యే మీ పటిష్టత. ఖిలాఫత్ మిమ్ములను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరియు ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుపు నట్టి మాధ్యమం. కావున ఈ త్రాడును గట్టిగా పట్టుకొనుము. ఎవరైతే పట్టుకోరో వారు చెల్లా చెదురైపోతారు. కేవలం వారు నాశనం కావడమే గాకుండా తమ సంతానాన్ని కూడ నాశనం చేసుకున్న వారగుదురు.

(ఖుత్బాతే మస్రూర్ సంపుటి 3, పుట 516-518)

## అహ్మదీ స్త్రీల త్యాగములు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా ప్రసంగముల ఆధారముగా

గౌ॥ సభాధ్యక్షురాలు గౌరవనీయులైన సోదరీమణులారా! అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు. లజ్న ఇమాఇల్లాహ్ ప్రతిజ్ఞలో అహ్మదీ స్త్రీలమైన మనము ఇట్లు ప్రతిజ్ఞ చేస్తాము. మా ధర్మము, దేశము కొరకు నా ప్రాణము, ధనము, సమయము మరియు సంతానమును త్యాగము చేయుటకు సదా సిద్ధముగానుందుమని నేను అంగీకరిస్తున్నాము. అహ్మదియ్య ఖిలాఫత్‌ను కొనసాగించుట కై ప్రతి త్యాగము సమర్పించుటకు కూడా మేము ఎల్లప్పుడు సిద్ధముగానుందుము. ఇలా నాసిరాతుల్ అహ్మదియ్యహ్ కూడ ఇట్లు ప్రతిజ్ఞ చేస్తారు. మా ధర్మము, జాతి, దేశము సేవ కొరకు సదా సిద్ధముగానుందుము. మనము మన ఈ ప్రతిజ్ఞలోని ఒక్కొక్క అక్షరమును గమనించవలచెను. నిజమైన త్యాగస్ఫూర్తి మనలో ఎలా కలుగునో తెలుపుతు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు తెలిపిరి.

"తమ ధర్మము, విశ్వాసముపై స్థిరత్వముతో వుండుట, అతని మార్గములో ప్రతి త్యాగము సమర్పించుటకు సిద్ధముగా వుండుట, ఏదేని సత్యమైన ధార్మిక జమాఅత్ కొరకు అనివార్యము. దానిని విశ్వసించేవారు సదా తమ ధర్మము, జాతి, వర్గమునకు ప్రతి విషయముపై ప్రాధాన్యత ఇవ్వవలెను. ఇందుకు ప్రతి త్యాగము సమర్పించుటకు సిద్ధముగా ఎల్లప్పుడు వుండండి. మనము వరుసగా తమ విశ్వాసములో ధృఢత్వమును కల్పించుకొని, ధార్మిక బోధనలను ఆచరించుటకు ప్రయత్నించనంత వరకు కేవలం నోటితో పలుకుటకు ఎలాంటి ప్రాధాన్యత లేదు.....ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత ఇవ్వనంత వరకు....నిజమైన త్యాగము కొరకు సిద్ధము కాలేరు....అల్లాహ్ తఆలాతో స్వంత సంబంధము ఏర్పడిన ఫలితంగా మీలో ఆధ్యాత్మికత పుట్టినప్పుడే మీలో త్యాగ స్ఫూర్తి కలుగును. ఇందుకు మీరు అతని ఎదుట ఎంతో నిరాడంబరము, వినయముతో మోకరిల్లవలెను. మీరు తమ ప్రవర్తనలలో మెరుగుతనం కల్పించుకొనుటకు, సత్కార్యములలో ముందడగు వేయుటకు వరుసగా ప్రయత్నించినప్పుడే తమ విశ్వాసము కొరకు ప్రతి త్యాగమునకై సిద్ధముగా వుండే స్ఫూర్తి ఏర్పడును. ఇటువంటి వారు వాస్తవానికి తమ ధర్మమునకు సర్వ ప్రాపంచిక విషయములపై ప్రాధాన్యత నిచ్చువారిలో చేరుదురు. తాను అల్లాహ్ తఆలా వైపు ప్రయాణిస్తున్నాడా, అతడు అల్లాహ్ తఆలాతో సంబంధములో ప్రగతి చెందుతున్నాడా అని ప్రతి అహ్మదీ ఆత్మ పరిశీలన చేసుకోవలెను."(ప్రసంగము: 30 సెప్టెంబర్ 2018, అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 8-14 ఫిబ్రవరి 2019)

గౌ॥ సోదరీమణులారా!

నా ఉపన్యాస శీర్షిక "అహ్మదీ స్త్రీల త్యాగములు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా ప్రసంగముల ఆధారముగా" అని మీరు ఇప్పటికే విన్నారు. నేటి కాలములో కూడ అనేక మహిళలు ధర్మము, దాని లక్ష్యముల కొరకు నిస్వార్థ సేవలందించినవారు వున్నారు. ఇదే విధంగా అహ్మదియ్యత్ కొరకు వ్యతిరేకతలు, కష్టములను ఎంతో ధైర్య సాహసాలతో, గట్టి విశ్వాసముతో ఎదుర్కొన్న మహిళలున్నారు. ఇప్పుడు నేను కొన్ని సంఘటనలను ప్రవేశ పెట్టుతున్నాను.

ఇటువంటి అదృష్టవంతులైన స్త్రీల గురించి హుజూర్ ఇట్లనిరి.

"నిస్సందేహంగా అల్లాహ్ తఆలా కేవలం తన కరుణ, దయతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌నకు అనన్య వినమ్రులైన స్త్రీలను ప్రసాదించాడు. ప్రసాదిస్తు పోతున్నాడు. కష్టములు, ఆపదలను లెక్కచేయకుండా తమ విశ్వాస విలువలను వారు అర్థము చేసుకున్నారు. వాటిని ఆచరించి చూపారు. ఇటువంటి స్త్రీలు పుణ్యము, నిష్టాపరత, మంచితనములో చాలా ప్రగతి సాధించారు. వీరు తమ విశ్వాసము కొరకు పెద్ద పెద్ద త్యాగములు సమర్పించి తమ విశ్వాసము కొరకు సర్వమును త్యాగము చేసి ఇస్లాం ఆరంభము నాటి విశ్వాసము ప్రకటించిన గొప్ప స్త్రీల స్వర్ణ అడుగుజాడలను అనుసరించిరి."(ప్రసంగము: 30 సెప్టెంబర్ 2018, అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 8-14 ఫిబ్రవరి 2019)

నిస్వార్థ త్యాగము చేయు మహిళలు:

యు.కె.జమాఅత్‌లోని క్రొత్తగా బైఅత్ చేసిన ఒక మహిళ చందా చెల్లించడంతో అల్లాహ్ తఆలా ఎలా కరుణించెనో ఆమె సంఘటనను తెలుపుతు సయ్యద్నా హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"యు.కే జమాఅత్ నుండే ఒక మహిళ ఇట్లు తెల్పిరి. 2010లో అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యము నాకు లభించింది. బైఅత్ చేసిన తరువాత మా కుటుంబ సభ్యులు ఇంటి నుండి నన్ను బయటికి వెళ్ళగొట్టారు. ఆ సమయంలో నాకు ఉద్యోగం కూడ లేకుండెను. చందా చెల్లించలేక పోయినందుకు నాకు సిగ్గుగా

ఉండేది. మొదటి సంవత్సరం నూతన అహ్మదీయులకు చందా చెల్లించ వలసిన అవసరం కూడ లేకుండెను. అయినను నాకు చాలా భాద వేసింది. కావున నాకు ఉద్యోగం లభించిన వెంటనే నేను బైఅత్ చేసిన రోజు నుండి ఇప్పటి వరకు నేను చందా చెల్లించెదనని వాగ్దానము చేశాను. కొన్ని రోజుల తరువాత నాకు ఉద్యోగం లభించినది. నేను చందా చెల్లించడం ప్రారంభించాను. చందా చెల్లించడం ప్రారంభించిన నాటి నుండి మూడు సార్లు పదోన్నతి లభించినది. నేను బైఅత్ చేసిన నాటి నుండి నా తల్లిదండ్రలు నాతో మాట్లేడేవారు కాదు, కాని కొన్ని రోజుల క్రితం వారు కూడ మాట్లాడడానికి ముందుకు వచ్చారు. సత్సంబంధాలు నెలకొన్నాయి. తల్లిదండ్రులు కూడ చక్కగా వ్యవహరించడం ప్రారంభించారు. నా వివాహం కూడ జరిగింది. నేను కోరుకున్న ప్రతి ఒక్కటి అల్లాహ్ తాలా అనుగ్రహం వలన లభించినది." (ఖుత్బా జుమా 4 జనవరి 219)

లైబేరియాలోని ఒక వినమ్రురాలైన మహిళ ధన త్యాగమును హుజూర్ ఇట్లు ప్రస్తావించిరి.

"లైబేరియా నుండి కేప్ మౌంట్ (ఝుజూ వీశీబత్) కౌంటికి చెందిన ప్రాంతీయ ముఅల్లిమ్ గారు ఇట్లు వ్రాసిరి. నగ్‌బీనా (చీఖస్త్రఎఱఅఖ) జమాఅత్‌లో వఖ్ఫే జదీద్ చందాను గూర్చి ప్రోత్సహించడం జరిగింది. కొన్ని రోజుల తరువాత ఒక స్వచ్ఛత గల అహ్మదీ మహిళ మోసూ కమారా (వీంబం ఖుఝుతీఖ) గారు ఇట్లు తెల్పిరి. మీరు ధన త్యాగపు ప్రాముఖ్యతను గూర్చి తెల్పుచూ వఖ్ఫే జదీద్ చందాను గూర్చి తెల్పినప్పుడు అక్కడ ఉన్నవారందరు చందా చెల్లించుచుండిరి కాని ఆ సమయంలో నా వద్ద డబ్బులు లేకుండెను. అందువలన నేను ఆ సమయంలో చందా చెల్లించలేక పోయాను. మీరు మరల వచ్చినట్లుగా, నేను వంద లైబీరియన్ డాలర్లు చందా ఇచ్చినట్లుగా నిన్న రాత్రి నేనొక స్వప్నం చూశాను. నా వద్ద డబ్బులు లేకుండెను. అలాంటిది నేను చందా ఎలా చెల్లించానని ఉదయం మేలుకొనగానే నేను ఆశ్చర్యపోయాను. కాని దేవుని అనుగ్రహం ఎంత గొప్పదనగా కొద్ది సేపటి క్రితమే నా కుమారుడు నా వద్దకు నన్ను చూడడానికి వచ్చి నాకు 500 లైబేరియన్ డాలర్లు ఇచ్చినాడు. కావున నేను నా స్వప్నమును పూర్తి చేయుటకు వంద లైబేరిన్ డాలర్లను చెల్లించుటకు వచ్చానని తెల్పిరి." (ఖుత్బా జుమా 4 జనవరి 219)

స్వప్నము వలన ఒక అంధురాలు ధన త్యాగము చేసిన సంఘటనను తెలుపుతు హుజూర్ ఇట్లనిరి.

"మాలి నుండి సీగూ రీజన్ ముభల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. ఒక రోజు ఒక అంధ మహిళ కొంత ధనమును చందా కొరకు పంపుతూ ఇక ముందు ప్రతి నెల చందా డబ్బును స్వయముగా మిషన్ హౌజ్‌కు పంపుతానని సందేశము కూడ పంపిరి. అందుకు గల కారణమును వారిని అడిగి తెలుసుకోగా వారిట్లు సమాధానమిచ్చిరి. అల్లాహ్ తఆలా కొందరికి అధికముగా అనుగ్రహించాలనే ఉద్దేశముతో కొందరికి తానే స్వయముగా శ్రద్ధ కల్పించి త్యాగము చేయిస్తాడు. మరల ఇట్లు తెల్పిరి. నేను రెండు రోజుల క్రితం ఒక స్వప్నము చూశాను. నేను పడుకొని ఉండగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నన్ను నిద్ర లేపి చందా చెల్లించమని సూచించిరి. ఫలితముగా నేను స్వప్నములోనే మిషన్ హౌజ్ చేరుకొని 5 వేల ఫ్రాంక్ సీఫాను చందాగా చెల్లించితిని. ఆ తరువాత నేను నిద్రలేచితిని."

(ఖుత్బా జుమా 09.11.2018)

చిన్న వయస్కులైన బాలికలు సైతం ధన త్యాగములో ఎలాంటి ఉదాహరణలను నెలకొల్పుతున్నారో రెండు సంఘటనలను మాత్రమే ప్రవేశ పెట్టెదను. చింతకుంట జమాఅత్ అమ్మాయి సోఫియా బేగం గురించి ప్రస్తావిస్తు హుజూర్ ఇట్లనిరి.

"అహ్మదియ్య జమాఅత్ చింతకుంటలో ఒక వనిత సోఫియా బేగం తన సోదరునితో ఇట్లు సమాచారము పంపిరి. నేను నా బాల్యములో తల్లితో కలిసి సమావేశములకు హాజరై గౌరవనీయ ఉలమాల ఉపన్యాసములు వినే దానిని. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు తహ్‌రీకె జదీద్‌ను స్థాపించినప్పుడు ఇందుకు ధన త్యాగము గురించి పిలుపున్చిరి. అప్పుడు చాలా మంది స్త్రీలు హుజూర్ గారికి తమ ఆభరణములు సమర్పించిరి. ఈ విశ్వాసభరిత సంఘటనను విన్నప్పుడల్లా నా వద్ద కూడ ఆభరణములుంటే నేను కూడ తహ్‌రీకె జదీద్ కొరకు సమర్పించుతానని కోరిక కలిగేది. కాని బీదరికము వలన నాకు ఇప్పటి వరకు సాధ్యము కాలేదు. ఇప్పుడు నా తల్లి మరణించిన తర్వాత వారి వారసత్వములో భాగంగా నాకు రెండు తులాల బంగారము లభించినది. నేను దానిని సమర్పిస్తున్నాను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేను గత జుమాలోనే అమెరికాలో యుండగా ఇట్లు చెప్పితిని. ఈ విషయమును నేను తరచుగా ప్రస్తావిస్తుంటాను కూడ. అనగా పేదలు ధన త్యాగము చేస్తున్నారు. కాని మంచి స్థితిలో వున్న ధనికులు తమ త్యాగ ప్రామాణికములు ఎట్లున్నవో, అల్లాహ్ తఆలా విధించిన విధంగా వారి త్యాగములు యున్నవా లేవా అని కూడ తమ స్థితిగతులను పరిశీలించుకోవలెను. అప్పుడే అల్లాహ్ తఆలా ఆమోదించును." (ఖుత్బా జుమా 09.11.2018)

కెనడాలోని ఒక అమ్మాయి విశ్వాసభరిత సంఘటన ఇట్లు గలదు. హుజూర్ ఇట్లనిరి.

"సదర్ లజ్నా కెనడా ఇట్లు వ్రాసిరి. ఒక మజ్లిస్‌ను సందర్శించుచుండగా ఒక మహిళ ఇట్లు తెలిపెను. నా కెమార్తెకు పాఠశాల తరపున 80 డాలర్ల బహుమతి లభించినది. దానితో ఒక వస్తువు కొనాలని ఆ విద్యార్థిని భావించెను. కాని వఖ్ఫె జదీద్ కార్యదర్శి పిలుపు ఇచ్చినందున ఆ నగదును మొత్తం చందాలో చెల్లించినది. అల్లాహ్ తఆలా కూడ ఆ విద్యార్థిని ఎలా కరుణించెననగా మరుసటి రోజు అబ్దుస్సలాం సైన్స్ ఫేర్‌లో ఆ విద్యార్థికి ప్రథమ బహుమతి లభించెను. తద్వారా 300 డాలర్ల బహుమానము లభించెను. ఇలా అల్లాహ్ తఆలా ఆ అమ్మాయి విశ్వాసము, నమ్మకమును మరింత దృఢపరచెను."(ఖుత్బా జుమా 04.01.2018)

ఇస్లాం ముసుగు ఉన్నత ప్రమాణమును నెలకొల్పు స్త్రీల సంఘటనలు:

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ గౌ॥ తల్లిగారైన సయ్యిద్నా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు (రాకుమారులు హజ్రత్ మిర్జా మన్సూర్ అహ్మద్ గారి సతీమణి) హజ్రత్ సయ్యిదహ్ నాసిరహ్ బేగం గారు మరణించి నప్పటి తమ ఖుత్బా జుమాలో ఆమె దృష్టిలో ముసుగు ప్రాముఖ్యత, ముసుగు ధరించు ప్రత్యేకతను తెలుపుతు ఇట్లనిరి.

"వారితో కలిసి పని చేసే ఒక పాత అధ్యక్షురాలు ఇట్లు వ్రాసిరి. లజ్నా సంస్కరణ పట్ల చాలా దృష్టి సారించేవారు. అందుకు క్రొత్త క్రొత్త పద్ధతులను ఆలోచించేవారు. నూతన ప్రణాళికలను రచించి మాకు చెప్పేవారు. రబ్వాలోని ప్రతి అమ్మాయి, ప్రతి మహిళ సంస్కరణపరంగా ఉన్నత ప్రమాణము పాటించాలని ప్రయత్నించేవారు. అనేక సార్లు ఇట్లు జరిగెను. అనగా రోడ్డుపై నడుస్తున్న స్త్రీ లేదా అమ్మాయి లేదా బాలికలు ఒక అహ్మదీ అమ్మాయి గౌరవమునకు విరుద్ధమైన రీతిలో నడుస్తున్నచో అక్కడే ఆమె దగ్గరికి వెళ్ళి ఎంతో ఆప్యాయతతో నచ్చ చెప్పుటకు కృషి చేసేవారు. ఒక అహ్మదీ అమ్మాయి గౌరవ ప్రామాణికము ఎలా వుండాలో చెప్పేవారు.

ముసుగు గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తఆలా గారి ప్రసంగములోని ఒక భాగమును నేను మీ ముందు ప్రవేశపెట్టదలచితిని. 1982వ సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు గారి ఖిలాఫత్ మొదటి జల్సా జరిగెను. అప్పుడు లజ్నా సభాప్రాంగణములో వారు ముసుగు గురించి కూడ ఉపన్యాసములో ప్రస్తావించారు. అందులోనే మా తల్లిగారి గురించి ప్రస్తావిస్తు ఇట్లనిరి. మనకు ఒక అక్కయ్య వున్నారు. వారు మొదటి నుండే ముసుగు విషయములో కొంత కఠిన వైఖరి అవలంభిస్తారు. ఎందుకనగా ఆమె హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు గారి శిక్షణ పొందిన మొదటి తరంకు చెందినవారు. ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇంట్లో ఎలా చేసేవారో, అమ్మాయిలను బయటికి ఎలా పంపేవారో వారు చూశారు. అది వారి స్వభాములో భాగమైనది. ఆ అలవాటును వారు వదిలి పెట్టలేరు. వారి గురించి కొందరు మన అమ్మాయిలు ఇట్లు అభిప్రాయపడుతారు. వీరు పాత తరం వారు, వీరిని ఏమి అనకండి, పిచ్చివారైనారు, పాత తరం ప్రజలు, ఇటవంటి మాటలే మాట్లాడుతారు. కాని ఏ పాత తరం? ఆ

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

పాత తరం నాకు తెలుసు. (ఇట్లనిరి.) ఆ పాత తరం నాకు తెలుసు. అది హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పాత కాలము. కావున వారిని పాత తరం వారని ఎవరైనా అన్నచో వారి ఇష్టము. వారి విషయము అల్లాహ్‌కు వదులుతున్నాను. కాని ఈ నా సోదరి గారు నిష్టాపరతను అవలంభిస్తు ఈ విషయములో కఠినత్వమును కొనసాగించగలరు."(ఖుత్బా జుమా 5 ఆగస్టు 2011 మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్, అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 26 ఆగస్టు 2011)

గౌ॥ అల్‌హాజ సిస్టర్ నయీమా లతీఫ్ (అల్‌హాజ్ జలాలుద్దీన్ లతీఫ్ సదర్ జమాఅత్ జాఇన్, అమెరికా సతీమణి) గారి మరణము సందర్భమున వారి సద్గుణములను ప్రస్తావిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"సిస్టర్ నయీమా లతీఫ్ గారు 1939 మే 21వ తేదీన ఒక క్రైస్తవ గృహములో జన్మించారు. వారు వెస్ట్ వర్జీనా విశ్వవిద్యాలయములో విద్యనభ్యసించి అమెరికన్ ఆర్మీలోని వైద విభాగములో ఉచిత సేవలందిస్తు పని మొదలు పెట్టారు....1974వ సం॥లో అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. స్వయంగా పఠించి విశ్వాసము, వినయములో శరవేగంగా అభివృద్ధి సాధించిరి. తమ జీవితములో ఎన్నడు జుమా నమాజ్ వీడలేదు. జమాఅత్ కార్యక్రమాలలో తప్పకుండా పాల్గొనేవారు. రమజాన్ ఉపవాసములను ఎన్నడు దవిలిపెట్టలేదు. ఇంతేకాక ప్రవక్త సల్లం సున్నత్‌ను ఆచరిస్తు ప్రతి వారము అదనపు ఉపవాస ము వుండేవారు. ఇతికాఫ్‌లో కూర్చునే అవకాశము కూడ వారికి లభించినది. ప్రజా సేవా కార్యక్రమాలలో ముందుండేవారు....ఖానాకాబా హజ్ చేయు అవకాశము సైతం వారికి లభించినది....ధన త్యాగములో ముందు వరసులో వుండేవారు. వారి భర్త వారికి ఎప్పుడైనా ఏదేని ఆభరణము కానుకగా ఇచ్చినచో దానిని మస్జిద్‌ల నిర్మాణము కొరకు చందా రూపంలో సమర్పించు కునేవారు.....ఖిలాఫత్, వర్తమాన ఖలీఫాతో అభిమానము ఎంతగానో వుండెను. వర్తమాన ఖలీఫా విధేయతకు మొదటి ప్రాధాన్యత ఇచ్చేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ (రహ్మ) అమెరికా పర్యటనలో ఒక విశ్వవిద్యాలయములో ముసుగు ప్రాముఖ్యత గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ (రహ్మ) గారి ప్రసంగము విని ముసుగు ధరించడం మొదలు పెట్టిరి. ఆ కాలములో తమ ప్రాంతములో ఇస్లామీయ ముసుగులో కనిపించే ఏకైక మహిళగా గుర్తింపు పొందిరి."(ఖుత్బా జుమా 3 అక్టోబర్ 2014 మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్, అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 24 అక్టోబర్ 2014)

గౌ॥ నుస్రత్ జహాఁ గారు కూడ ముసుగు విషయములో ఆదర్శంగా వుండిరి. వారు పాకిస్తాన్‌లో ఎమ్.బి.బి.ఎస్. చేసిన తర్వాత ఇంగ్లాండ్‌లో స్త్రీల వైద్యములో స్పెషలైజేన్ చేసిరి. 1985వ సం॥లో ఫజ్లె ఉమర్ ఆసుపత్రిలో తమ సేవలు ప్రారంభించిరి. వారి విశిష్టతలను ప్రస్తావిస్తు వారి పరదా గురించి హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"వారి (అల్లుడు) గారిట్లనిరి. నా కూతురు 12 సంవత్సరముల వయస్సుకు చేరుకోగానే తల కప్పుకోవడం, పరాదాను పాటించడం వంటి విషయాలను గూర్చి బోధించిరి. హజ్రత్ అమ్మాజాన్‌ను ఆధారం చేసుకొని చిన్న చిన్న వాక్యలే అయిన హితోపదేశం గల వాటిని ఉదా॥లతో వినిపించేవారు. వారు స్వయంగా కూడ పరాదాను పాటించేవారు. కావున తల్లిదండ్రులు వారి పిల్లలకు ఈ విధముగా హితోపదేశం చేసినచో వారి పిల్లలలో గల పరాదాను గూర్చిన బిడియం తొలిగిపోయి, వారిలో ధైర్యము చేకూరును........రబ్వాలో గల తాహిర్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో సేవలందించు డా॥ నూరి గారు ఇట్లు తెల్పిరి: గత 9 సం॥ల నుండి డా॥ నుస్రత్ జహాఁ గారితో కలిసి ఫజ్లే ఉమర్ అసుపత్రిలోని జుబైదా వానీ వింగ్, తాహిర్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో పని చేయు భాగ్యము లభించినది. వారిలో గల సుగుణాలు నేడు చాలా తక్కువ వైద్యులలో కనిపించును. సత్కార్యులు, దుఆ చేయువారు, ఉత్తమ పరివర్తన గలవారు, అల్లాహ్ తఆలా భీతి గలవారు, తమ రోగుల కొరకు దుఆ చేయువారు, పరదాను పకడ్బందీగా పాటించేవారు, పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క విశాల జ్ఞానం గలవారు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదర్శమును పాటించే మహిళ మూర్తులు, వారు యు.కే లో విద్యనభ్యసించిరి. తమ వృత్తిలో నైపుణ్యం సాధించుటకు అనేక హాస్పిటల్స్‌ను సందర్శించేవారు, అయిన కూడ వారు ఎల్లప్పుడు పరదాను పాటించేవారు. పూర్తిగా బుర్ఖాను ధరించే వారు. ఏనాడు కూడ ఇబ్బందిగా భావించలేదు. పరదాలో ఉంటూనే చాలా పనులు చేసేవారు. కావున పరదాలో మేము సరిగా పనులు చేయలేక పోవుతున్నామని అసహనానికి గురి అయ్యే యువతులకు వీరు ఒక ఆదర్శం." (ఖుత్బా జుమా 21 అక్టోబర్ 2016 మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్, అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 11 నవంబర్ 2016)

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఒక ఖుత్బాలో అల్‌జజాయిర్ క్రొత్త అహ్మదీయుల కొరకు దుఆకై పిలుపునిస్తు వారి త్యాగములను, ఇస్లాంతో వారికి గల ప్రేమను ఇట్లు వెల్లడించిరి.

"అల్‌జజాయిర్ అహ్మదీయుల కొరకు దుఆ చేయగలరని చెప్పదలచితిని. ఇది క్రొత్త జమాఅత్. వీరిలో అధికులు క్రొత్తగా బైఅత్ చేసినవారే. కాని గట్టి విశ్వాసులు. ఇప్పుడు ప్రభుత్వము తరపున చాలా కఠినముగా వ్యవహరిస్తున్నారు. అనవసరంగా వాజ్యములు మోపుతున్నారు. కొందరిని కారాగారములో కూడ బంధించినారు.....రక్షకభటులు కొన్ని గృహములలో చొరబడి స్త్రీల పరదాను తొలగించుటకు ప్రయత్నించారు. ఉదా॥ కొద్ది రోజుల క్రితం కొంగు తీసివేయాలని ఒక మహిళతో అనిరి. ఆమె ఇట్లు బదులిచ్చెను. నన్ను చంపి వేయండి. కాని నేను కొంగు తొలగించను. అలాగే అహ్మదియ్యత్‌ను కూడ వీడను."

(ఖుత్బా జుమా 27 జనవరి 2017 మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్, అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 17 ఫిబ్రవరి 2017)

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఉపదేశముల ఫలితముగా సమాజములో అసాధారణ ప్రవర్తనల మార్పు ఏర్పడుతుంది. ఒక అహ్మదీ అమ్మాయి గురించి ఒక సంఘటనను తెలుపుతు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి. "స్త్రీల కొరకు కూడ నేను ఒక ఉదాహరణ ఇవ్వదలచితిని. పరదా, లజ్జత ఎటువంటిదనగా ఒక్కసారి వదిలిపెట్టినచో విషయము చాలా ముందుకు వెళ్లిపోతుంది. ఆస్ట్రేలియాలో.....పాకిస్తాన్ నుండి వివాహమైన తర్వాత అక్కడికి వచ్చిన ఒక అమ్మాయి నాకు ఇట్లు వ్రాసెను. నాతో బలవంతంగా పరదా తీసివేయించబడెను. పరిసరాల వలన నేను కూడ మోసపోయి పరదాను వదిలి పెట్టాను. నేను ఇప్పుడు అక్కడికి వెళ్ళినప్పుడు ఆమె వ్రాసెను. మీరు సభలో స్త్రీలనుద్దేశించి చేసిన ప్రసంగములో పరదా గురించి హితబోధ చేసిరి. అప్పుడు నేను పరదా ధరించి వుంటిని. అప్పటి నుండి నేను పరాద ధరిస్తున్నాను. ఇప్పటి వరకు నేను దానిని పాటిస్తున్నాను. దీనిపై స్థిరంగా వుండాలని కృషి చేస్తున్నాను, దుఆ కూడ చేస్తున్నాను. ఆమె దుఆ కొరకు కూడ వ్రాసెను."(ఖుత్బా జుమా 20 డిసెంబర్ 2013 మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్, అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 10 జనవరి 2014)

వర్తమాన ఖలీఫా నోట వెలువడే శుభప్రదమైన ఉపదేశములు ప్రపంచములోని ప్రతి దేశములో నివసించే అహ్మదీయుల ప్రవర్తనల, ఆధ్యాత్మిక పరిస్థితులను అసాధారణంగా ప్రభావితము చేయును. అమెరికాలో ఏర్పడిన పవిత్ర మార్పు గురించి ప్రస్తావిస్తు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా తమ ఒక ఖుత్బాలో ఇట్లు తెలిపిరి.

"అల్లాహ్ తఆలా కృపానుసారము నా పర్యటన సానుకూల ఫలితములు కూడ ఇక్కడ వెలువడ్డాయి. అమెరికాలో కూడ ఇక్కడ కూడ ఇంకా వెలువడుతున్నాయి. అమెరికాలోనే పుట్టి, పెరిగిన అమ్మాయిలు నాకు వ్రాశారు, ఇక్కడి అమ్మాయిలు కూడ వ్రాశారు, ఉత్తరములు ఇంకా వస్తున్నాయి. మీ హితబోధనలు విన్న తర్వాత మాకు స్త్రీ పవిత్రత, అమ్మాయి పవిత్రత, ఆమె లజ్జత గురించి భావము కలిగినది. ఇప్పుడే మాకు మా ప్రాముఖ్యత తెలిసినది. పరదా ప్రాధాన్యత తెలిసినది. ఒక అహ్మదీ అమ్మాయి స్థాయి తెలిసినది. ఇలాగే నమాజ్ ప్రాముఖ్యత మాకు తలిసినదని యువతులు కూడ వ్రాశారు. మరికొందరు అమ్మాయిలు ఇట్లు వ్రాసిరి. ఈ వాతావరణములో వుంటూ ముసుగు, కొంగు ధరించుటకు మేము ఎన్నటికి సాహసించలేమని మేము భావించేవారము. కాని మీ మాటలు విన్న తర్వాత,

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు."** **(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

ముసుగులు, కొంగులు, కోట్లు ధరించి మీ ముందుకు వచ్చిన తర్వాత ఈ ముసుగులను ఎన్నడు మేము విడిచిపెట్టమని ఇప్పటినుంచి ప్రతిజ్ఞ చేస్తున్నాము. ఇది సంకల్పము. అల్లాహ్ తఆలా ఈ సంకల్పమును ఆచరణ రూపంలో ఎల్లప్పుడు కొనసాగించుగాక! మేము తమ పవిత్రతను రక్షించుకొంటామని వారు ప్రతిజ్ఞ చేసిన విధంగా వారు తమ పవిత్రతను రక్షించుకొందురుగాక!"(ఖుత్బా జుమా 13 జూలై 2012 మస్జిద్ బైతుల్ ఇస్లాం టొరంటూ, కెనడా, అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 3 ఆగస్టు 2012)

అనంతరం కెనడా వార్షిక సభలో స్త్రీలనుద్దేశించి ప్రసగింస్తు తమ ఆఫ్రీకా పర్యటనల అనుభవాలను తెలియజేస్తూ హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లు ప్రస్తావించిరి.

"నేను ఆఫ్రీకాలో చూశాను. దుస్తులు లేని చోట దుస్తులు ధరించారు. మొత్తం శరీరమును కప్పుకొంటూ ధరించారు. కొందరు పరదా కూడ ధరిస్తారు. ముఖంపై కొంగు కప్పుకొనడం కూడ కొందరు మొదలు పెట్టారు. ఆఫ్రో అమెరికన్ అయిన కొందరు మన సోదరీమణులు చాలా మంది ఇక్కడికి అమెరికా నుండి వచ్చారు. వారిలో కొందరు ఆదర్శవంతంగా ముసుగు ధరించారు. నిన్న భేటి సందర్భమున నేను వారితో ఇట్లన్నాను. మీరు పాకిస్తానీల కొరకు పరదా విషయములో ఆదర్శముగా నిలిచేటట్లు వున్నారు. లేదా ఇండియా నుండి వచ్చిన వారి కొరకు ఆదర్శముగా నిలిచేటట్లు వున్నారు."(స్త్రీలకు ప్రసంగము వార్షిక సభ కెనడా 25 జూన్ 2005. అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 2 మార్చి 2007)

అహ్మదీ స్త్రీల ధైర్య సాహసాల కొన్ని సంఘటనలు:

బంగ్లాదేశములోని వినమ్రురాలైన ఒక మహిళ ప్రస్తావన హుజూర్ ఇట్లు చేసిరి.

"బంగ్లాదేశములో ఒక మహిళ వున్నారు.....అహ్మదీ మహిళ సిద్ధిఖ గారు. ఇంజనీర్‌గా ప్రభుత్వేతర కర్మాగారములో ఉద్యోగము చేస్తున్నారు. వారు 2001వ సం॥లో ఇంగ్లాండ్ సభలో పాల్గొనుటకు సెలవు పత్రము పెట్టుకొనిరి. మొదట సెలవు ఆమోదించారు. కాని ఈమె అహ్మదీ అని, తమ ఖలీఫాను కలుసుకోవడానికి సభలో పాల్గొనడానికి వెళ్తుందని తెలియడంలో నిర్వహకులు ఇట్లనిరి. మేము నీకు సెలవు ఇవ్వలేము, తమ ఉద్యోగము రాజీనామా చేసి నువ్వు పోవచ్చును. కావున వెంటనే రాజీనామా సమర్పించిరి. తర్వాత నాకు కూడ ఉత్తరము వ్రాసిరి. అల్లాహ్ తఆలా మిమ్ములను కరుణించునని, గతము కంటే మెరుగైన ఏర్పాట్లు చేయునని నేను కూడ బదులిచ్చితిని. అనంతరం అల్లాహ్ తఆలా ఎలా కరుణించెననగా అమీర్ గారిట్లు వ్రాసిరి. మా దేశములో ఉద్యోగము పొందుటకు చాలా కష్టపడవలసి వస్తుంది. కాని ఆమె ఒక చోట వినతి పత్రము సమర్పించగా ఎలాంటి ప్రయత్నములు చేయకుండానే ఎటూ తిరగవలసిన అవసరం లేకుండానే గతము కంటే మంచి ఉద్యోగము లభించినది. త్యాగములు సమర్పించినవారిని అల్లాహ్ తఆలా కూడ కరుణిస్తాడు."

అహ్మదియ్యహ్ జమాఅత్ బిథారీ ఇద్దరు స్త్రీలు అహ్మదియ్యత్ స్వీకరించిన తర్వాత తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొనిరి. వారి గురించి ప్రస్తావిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"మరో ఇద్దరు అహ్మదీ స్త్రీలు అన్ని రకాల దౌర్జన్యము, హింసను భరించి ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యతనిచ్చిరి. వారు విదేశాలకు వచ్చే అవకాశము లేకుండెను. కాని వారు దీనిని ఏమాత్రం లెక్క చేయలేదు....అహ్మదియ్యహ్ జమాఅత్ బిథారీ నివాసులు కీ॥శే॥ వాజిద్ అలీ మండల్ గారు 1982వ సం॥లో అహ్మదియ్యత్ స్వీకరించు అనుగ్రహము పొందిరి. అహ్మదియ్యత్ స్వీకరించిన తర్వాత తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవలసి వచ్చెను. తుదకు వారి సోదరుడు కూడ విరోధిగా మారెను. వంశస్తులు బహిష్కరించిరి. వాజిద్ అలీ గారి ఇద్దరు కుమార్తెలు ఫాతిమా బేగం, మాజిదా బేగంల వివాహములు అహ్మదియ్యత్ స్వీకరించక ముందే జరిగినవి. కనుక విరోధి అయిన సోదరుడు అవకాశమును అందిపుచ్చుకొని ఇద్దరు అల్లుల్లను రెచ్చగొట్టెను. కుమార్తెల వలన తండ్రి బాధపడి అహ్మదియ్యత్ నుండి పశ్చత్తాపపడి వీడుతారని ఇద్దరు అల్లుల్లు తమ తమ భార్యలు ఫాతిమా, మాజిదాను అన్ని రకాలుగా హింసించడం మొదలు పెట్టిరి. కాని తండ్రి ఈ విషయమును పట్టించుకోలేదు. వారిపై ఎలాంటి ప్రభావము పడలేదు. చివరికి అల్లుల్లు న్యాయస్థానము ద్వారా తమ భార్యలకు విడాకుల పత్రము పంపించిరి. ఫాతిమా అనే కుమార్తె తమ ఇద్దరు పిల్లలను తీసుకొని తల్లిగాంటికి వచ్చేసిరి. ఆమె ఇంకా అహ్మదీ కాలేదు. అహ్మదియ్యత్ గురించి మరింత సమాచారము తెలుసుకొనిరి. రెండవ కుమార్తె కూడ మరిన్ని విషయములు తెలుసుకొని అర్థము చేసుకొని ఇద్దరు అహ్మదీయులైరి. కొంత కాలము తర్వాత మాజిదా అనే మహిళకు ఖాదియాన్‌లో వివాహమైనది. కనుక ఆమె అల్లాహ్ తఆలా కృపానుసారము సంతోషకరమైన జీవితము గడుపుతుంది. కాని ఫాతిమా గారికి అహ్మదియ్యత్ వలన తమ సుఖమైన జీవితమును త్యాగము చేయవలసి వచ్చింది. అయినను వారి స్థిరత్వములో తేడా రాలేదు. ఆమె తాము నివాసముంటున్న చోట కుట్టు పని మొదలు పెట్టి, జీవితము నెట్టుకొస్తున్నారు. అల్లాహ్ తఆలా కృపానుసారము వారి విశ్వాసము మరింత బలపడింది. వ్రాయువారిట్లు తెలిపిరి. తమ స్థోమత ప్రకారము పది శాతం అధికంగా నగదు త్యాగములో కూడ పాల్గొంటున్నారు. వారికి ఈ అలవాటు మొదటి నుండి వుంది. అహ్మదియ్యత్ స్వీకరించిన తర్వాత అన్ని రకాల త్యాగము జమాఅత్ కొరకు ఇచ్చుటకు తమ అడుగు ముందుకే పడుతూపోవాలని ప్రయత్నించేవారు. విదేశాలకు వెళ్లలేని స్త్రీల త్యాగములు ఇవి."

హుజూర్ ఇట్లు తెలిపిరి.

"భారత దేశములోని ఒక వినమ్రులైన స్త్రీ గురించి ప్రస్తావిస్తు సర్కిల్ ఇంచార్జి బంగాల్ నుండి ఇట్లు వ్రాసిరి. ఫజ్లుర్రహ్మాన్ గారు కలకత్తాలో టైపిస్టు (ఎజూఅర్) గా వున్నారు. వారు బైఅత్ చేశారు. కాని వారి భార్య తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శించిరి. భర్తతో కలిసి వుండుటను సైతం భరించక పుట్టింటికి వెళ్ళిపోయిరి. కాని కొంత కాలము తర్వాత ఆమె ఒక స్వప్నము వలన బైఅత్ చేసి, భర్త వద్దకు తిరిగి వచ్చిరి. అనంతరం వ్యతిరేకతను గట్టిగా ఎదుర్కొనిరి. బంధువులు, ముల్లాలు చాలా పట్టుబట్టిరి. బంధువులు వారిని తీవ్రంగా హింసించి కొట్టిరి. గాయాల వలన వారిని ఆసుపత్రిలో చేర్చబడెను. కాని అహ్మదియ్యత్‌పై స్థిరత్వంతో నిలిచిరి. ఈ గ్రామములో వీరి ఏకైక కుటంబము మాత్రమే అహ్మదీలు. వారి భర్త మృతి చెందినప్పుడు ఇక్కడ సమాధి చేయనివ్వమని మౌల్వీలు చాలా అల్లరి చేసిరి. ఆ మహిళ ముబల్లిఘ్ గారికి ఫోన్ చేసి సమాధి చేయుటకు అహ్మదీయులను తీసుకొని రాగలరని చెప్పిరి. కాని వ్యతిరేకులు ఖబ్రిస్తాన్‌లో సమాధి చేయకుండా అడ్డుకొనిరి. చాలా ధైర్యవంతురాలైన మహిళ ఆమె. ఇట్లనిరి. ఏమి పర్వా లేదు. మౌల్వీలు ఖబ్రిస్తాన్‌లో సమాధి చెయ్యనివ్వనిచో పరవాలేదు. నేను వారిని ఇంట్లోనే సమాధి చేసుకుంటాను. కావున మన అహ్మదీయులు జనాజ నమాజ్ చదివిరి. వారి ఇంటి ఆవరణలోనే వారిని సమాధి చేసిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పుడు వారి కుమారులు ముఅల్లిమ్ గా వున్నారు."

భారత దేశములోని వినమ్రురాలైన ఒక మహిళ బీజాన్ విశ్వాస సాహసమునకు చెందిన సంఘటనను తెలుపుతు హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"ఇలాగే భారత దేశమునకు చెందిన ఒక వినమ్రురాలైన మహిళ వున్నారు. నారాయణపురం జిల్లా ఖమ్మం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో తీవ్ర వ్యతిరేకత వలన ప్రజలు అహ్మదియ్యత్ నుండి దూరమైరి. అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి కాని భయపడి మౌనము దాల్చిరి. కాని రెండు కుటుంబములు వ్యతిరకతలో కూడ స్థిరత్వము ప్రదర్శించిరి. వారిలో ఒకరు బీజాన్ గారున్నారు. ఆమె వయసు 65 సంవత్సరములు. వారికి కొద్ది పాటి వ్యవసాయం వుండెను. వ్యతిరేకత తర్వాత వారు వార్షిక సభ ఖాదియాన్‌లో పాల్గొనాలని భావించిరి. ఖాదియాన్ నుండి తిరిగి వచ్చిన తర్వాత వ్యతిరేకులు మరల వారింటికి వచ్చి ఇట్లనిరి. నీ భర్త వృద్ధుడు. అతడు మరణించినచో మేము జనాజాలో పాల్గొనమని హెచ్చరించిరి. శవము అలాగే పడివుండును. కుళ్లిపోయి పురుగులు పడును. బీజాన్ గారిట్లు సమాధానమిచ్చిరి. నేను వీటిని లెక్క చేయను. నేను నా విశ్వాసముపై నిలకడగా వున్నాను. నా దేవుడు మీకు తప్పక శిక్ష విధించును. నేను ఖాదియాన్‌లో చాలా దుఆలు చేశాను.

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 03 FEB 2022 Issue No. 5.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

సారాంశమేమనగా కొన్ని రోజుల తర్వాత వ్యతిరేకతలో ముందున్న వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మరణించెను. అతినికి పోస్టుమార్టం జరిగినది. అతని శవమును తీసుకొనుటకు మూడు రోజుల వరకు ఎవరు రాలేదు. చెప్పేవారిట్లు చెప్పిరి. అతని శవములో పురుగులు పడెను. అల్లాహ్ తఆలా కూడ తన దాసుల, పీడితుల దుఆలను విన్నప్పుడు అందుకు స్పష్టమైన సంకేతములను కూడ చూపుతాడు."

కీమియా అహ్మదీ మహిళ గట్టి విశ్వాసమును ప్రస్తావిస్తు హుజూర్ ఇట్లనిరి.

"ఇంకా గేంబియా నుండి అమీర్ గారిట్లు వ్రాసిరి. ఇక్కడ నార్త్ రీజన్‌లోని ఒక పట్టణములో ఒక స్త్రీ సిస్టర్ టీడా గారున్నారు. జన్మతః అహ్మదీయులు, ఒక వినమ్రులైన కుటుంబీకులు. కాని దురదృష్టవశాత్తు ఆమె వివాహము ఒక అహ్మదియేతరునితో జరిగెను. ఆమె భర్త ఒక మతోన్మాద కుటుంబీకుడు. ఆఫ్రికా ప్రజలు కూడ ఇస్లాం కఠిన అభిమానులు. మస్జిద్ ఇమామ్ కూడ ఇదే కుటుంబము నుండి నియమించబడెను. వీరు జమాఅత్‌కు కూడ కఠిన వ్యతిరేకులుగా వుండిరని దీనితో తెలుస్తుంది. వీరందరు వున్నను ఈ మహిళ తన ధర్మమును దాచిపెట్టలేదు. స్పష్టంగా తెలిపిరి. గతములో పాల్గొన్నట్లే ఇప్పుడు కూడ సదా జమాఅత్ కార్యక్రమాలలో పాల్గొనేవారు. కాని తన భర్త లేదా భర్త కుటుంబ సభ్యుల వెనుక ఆమె ఎన్నడు నమాజ్ చదవలేదు. నేను అహ్మదీని అందుకే మీ వెనుక నమాజ్ చదవను. ఇదే విధంగా ఆ కుటంబ ద్వేషము, హింసను భరించింది కాని తన విశ్వాసమును వీడలేదు, స్థిరత్వముతో వుండిరి....చాలా హింసించిన తర్వాత చివరకు భర్త రెండవ వివాహము చేసుకున్నాడు. 9 నెలల వరకు ఈ భార్యను పట్టించుకోకుండా విడిచిపెట్టెను. ఆమె పెద్ద సోదరుడు, జమాఅత్ ఆమెకు కొంత ఆర్థిక సహాయము చేసెను. ఈ కాలమును కూడ ఆమె ఎంతో సహనము, ఓర్పుతో గడిపెను. ఎల్లప్పుడు దుఆ చేస్తుండేది, గట్టి విశ్వాసమును ప్రకటించేది. వారి గట్టి విశ్వాసమునకు ఇదొక ఉదాహరణ. అనగా భర్త కుటుంబములో ఒక ఆచారము వుండెను. చుట్టుప్రక్కల వున్న వారందరు కలిసి ఒక ఇమామ్‌ను పిలిపించుకొని సభ నిర్వహించుకునేవారు. ఆ ఘైర్ అహ్మదీ ఇమామ్ తన ఉపన్యాసములో ఇట్లనెను. ఎవరైనా ఒకరు అహ్మదియ్యహ్ మస్జిద్‌లో నమాజ్ చదివినచో అతనికి 25 డలాసీ రూ॥ ఇస్తారు. డలాసీ అనగా అక్కడి గేంబియా కరెన్సీ పేరు. ఈ సిస్టర్ టీడా కూడ అక్కడ వుండెను. ఆమె నిలబడి ఇట్లనిరి. ఈ ఇమామ్ అబద్ధమాడుతున్నాడు. నేను స్వయంగా ప్రతిసారి అహ్మదీయుల మస్జిద్‌లో నమాజ్ చదువుతాను. నాకెన్నడు డబ్బులు ఇవ్వలేదు. ఈ విషయముతో ఇమామ్ తలదించుకొనెను. ఈ సంఘటన తర్వాత ఆమెను కుటుంబీకులు, పొరుగువారు మస్జిద్ నుండి గెంటివేసిరి. ఆమెపై మరింత కఠినము చూపసాగిరి. సారాంశమేమనగా ఆమె తన ఐదుగురు కుమారులు, ఒక కుమార్తెకు మంచి శిక్షణ ఇచ్చారు. అందరు జమాఅత్‌తో విధేయ సంబంధము కలిగి వున్నారు. తక్కువ ఆదాయము వున్నను ఆమె క్రమం తప్పకుండా చందా చెల్లిస్తున్నారు. ఆమె, ఆమె పిల్లలు జమాఅత్ ప్రతి ఉద్యమముతో పాల్గొంటారు, పిల్లలు ఆదర్శవంతులైన అహ్మదీయులుగా వున్నారు. పవిత్ర ఖుర్‌ఆన్ కూడ చదివినారు. వీరు విశ్వాసమును రక్షించుకొను స్త్రీలు ధర్మముపై నిలుస్తున్నారు, విజయవంతమైన జీవితము గడుపుతున్నారు. ధర్మము బలహీనత చూపువారు కాక వీరు అల్లాహ్ తఆలా బహుమానములకు కూడ వారసలగుదురు. బీదరికమున్నను ధన త్యాగములో ముందుంటారు. పిల్లలకు ఉత్తమ శిక్షణ అందించారు. కుటుంబ సభ్యులు వ్యతిరేకిస్తున్నను క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటు అహ్మదియ్యత్‌పై స్థిరంగా వున్నారు."

గేంబియా నూతన అహ్మదీ మహిళ సిస్టర్ సవాది గురించి ప్రస్తావిస్తు హుజూర్ ఇట్లనిరి. "మరో వినమ్రురాలైన స్త్రీ గురించి ప్రస్తావిస్తు గేంబియా అమీర్ గారిట్లు వ్రాశారు. సిస్టర్ సువాది గారు తమ తల్లిదండ్రులతో కలిసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. తర్వాత ఒక అహ్మదీ యువకునితో ఆమె వివాహము జరిగెను. కొంత కాలము తర్వాత తల్లిదండ్రులే ఏదో కారణము వలన లేదా బలహీన విశ్వాసము వలన అహ్మదియ్యత్‌ను విడిచిపెట్టిరి. అహ్మదీ అయిన నీ భర్తను విడిచిపెట్టి నువ్వు మా దగ్గరికి రమ్మని ఆమెకు కూడ చెప్పిరి. కాని ఆ మహిళ ఇట్లు సమాధానమిచ్చెను. వివాహము సందర్భమున నా భర్త అహ్మదీ అని మీకు మంచిగా తెలుసు. కావున ఇప్పుడు నేను విడిచిపెట్టి రాలేను. బదులుగా ఆమె తల్లిదండ్రులు మూడు సంవత్సరముల వరకు సామాజికంగా బహిష్కరించిరి. మాట్లాడలేదు. మూడు సంవత్సరముల తర్వా పరిస్థితులు మెరుగుపడవచ్చునని ఆమె తల్లిదండ్రుల వద్దకు వెళ్ళగా ఆమెను ఇంటి నుండి గెంటివేసిరి. ఆమె ఈ బాధాతప్త సంఘటనను భరించిరి. కాని అహ్మదియ్యత్‌ను వీడలేదు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఆమె వినమ్రురాలైన అహ్మదీగా వున్నారు. ఆమె ధన త్యాగములో కూడ ముందున్నారు. వర్తమాన ఖలీఫాతో కూడ అభిమాన సంబంధమును వ్యక్తపరుస్తారు. వీరు గట్టి విశ్వాసము గల మహిళలు. భవిష్యత్తులో వీరి సంతానము అభివృద్ధి చెంది ఉన్నత స్థాయికి చేరుకుందురు. ఇన్‌షాఅల్లాహ్."

ఒడిశా రాష్ట్రానికి చెందిన ఒక మహిళ అహ్మదియ్యత్ స్వీకరించినందున హింసకు గురి చేయబడిరి. కాని వారు తమ విశ్వాసముపై గట్టిగా నిలిచిరి. వారిని ప్రస్తావిస్తు హుజూర్ ఇట్లనిరి.

"ఇంకా ఖాదియాన్ నుండి రియాజ్ గారి భార్య బేబీ తబస్సుమ్ ఇట్లు వ్రాసిరి. 2008వ సం॥లో ఒడిశా రాష్ట్రము కేరంగ్ గ్రామములో తాను మౌల్వీ అఫ్జాల్ అహ్మద్ గారి ద్వారా అహ్మదియ్యత్ స్వీకరించాను. బైఅత్ చేసిన తర్వాత నేను అహ్మదియ్యహ్ జమాఅత్ నిజమైన సందేశమును నా కుటుంబ సభ్యులు, బంధువులకు అందించారు. బైఅత్ చేయగానే వెంటనే తమ కుటుంబ సభ్యులకు ప్రచారము కూడ మొదలు పెట్టిరి. అహ్మదియ్యత్ స్వీకరించినందున ఇబ్బందికి గురి చేయడం మొదలు పెట్టిరి. అహ్మదియ్యత్‌ను విడిచిపెట్టవలెనని ఒత్తిడి వేయసాగిరి. నా అత్తగారు ఒక మీటింగ్ నిర్వహించి ఈమె అహ్మదియ్యత్‌ను విడిచి పెట్టవలెను లేదా అహ్మదియ్యత్ స్వీకరించినందున ఆమెను శిక్షించబడునని తీర్మానము చేసిరి. వ్యతిరేకత వలన మేము మాతృ స్థలమును వదిలిపెట్టవలసి వుండును. అనంతరం నజీబాదాద్ జిల్లా బిజ్నోర్‌లో ఒక ఇల్లు కిరాయకి తీసుకొని వుండడం మొదలు పెట్టాము. అప్పుడు నా కుమారుడు పుట్టే సమయము దగ్గరలోనే వుండెను. కావున ఈ పరిస్థితులన్నిటి వలన మేము ఖాదియాన్‌కు వెళ్ళాము. నేను నా తండ్రిని కలవాలని నా భర్త చాలా ఆశించిరి. కాని చివరి వరకు వారి కోరిక పూర్తి కాలేదు. వ్యతిరేకతల వలన మేము మా సమీప బంధువులను కూడ కలవలేక పోయాము. నా మామయ్యగారు మా భాగములో వచ్చే భూమిని కూడ ఇతర అల్లుళ్లకు ఇచ్చేశారు. ఇలా మమ్ములను మొత్తం ఆస్తి నుండి దూరము చేసిరి. ఇలా సాధ్యమైన దౌర్జన్యము మొత్తం చేసిరి. ఖాదియాన్ నుండి మేము తిరిగి వస్తుండగా ప్రయాణములో నాకు పరోక్షంగా ఒక చప్పుడు వచ్చెను. విశ్వాసము గట్టిగా వుండెను. అల్లాహ్ తఆలాతో సంబంధముండెను. దుఆ చేస్తుండిరి. వారిట్లు తెలిపిరి. నాకు చప్పుడు వచ్చెను. మేము నిన్ను ఏ ఉద్దేశముతో పిలిపించామో అది పూర్తి అయినది. వారిట్లు తెలిపిరి. ఒక రోజు అల్లాహ్ తఆలా నాకు స్వప్నములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దర్శనము కల్పించెను. స్వప్నములోనే హుజూర్ అఖ్దస్ అలైహిస్సలాం నాతో ఇట్లు పలికించిరి. నీపై దేవుని దయ వుండును గాక! వీరిట్లనిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము అతడు నాకు సత్యమైన, ప్రియమైన జమాఅత్‌తో నన్ను జోడించెను. మా హృదయములను ఆధ్యాత్మిక కాంతితో ప్రకాశింపజేసెను."

గేంబియా సిస్టర్ టబారా కొత్తగా బైఅత్ చేశారు. ప్రచారకులుగా వున్నారు. వారి గురించి ప్రస్తావిస్తు హుజూర్ ఇట్లనిరి. "ఇంకా గేంబియా అమీర్ గారిట్లు తెలిపిరి. నార్త్ బంక్‌లోని ఒక సిస్టర్ టబారా గారున్నారు. వారు బైఅత్ చేసి మూడు సంవత్సరములు అవుతుంది. వారి వయసు 57 సం॥లు. వారి స్వంత గ్రామములో స్త్రీ ప్రచారకులు వున్నారు. వారి స్థాయి భిన్నంగా వుంది. మూడు సం॥ల క్రితం బైఅత్ చేశారు. ప్రచారము, దేవుని వైపు పిలుచటలో మంచి స్థాయి పొందారు. అనేక మైళ్ళు, అనేక కిలోమీటర్లు నడుచుకొంటూ ప్రయాణము చేసి తమ బంధువులకు ఇస్లాం, అహ్మదియ్యత్ సందేశమును అందించుటకు వెళ్లుతారు. వారి ప్రయత్నముల వలన ఒక ప్రాంత చీఫ్ అయిన వారి ఒక సోదరుడు కూడ అహ్మదీ అయినారు. అల్లాహ్ కృపానుసారము గట్టి, వినమ్రులైన అహ్మదీయులు.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz